# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ ఆదివారం । 6 జూలై 2025 । ■ 13 పేజీలు


ఆత్మీయ నేస్తాలతో..

## ఒత్తిళ్లు ఉఫ్!

- ఆత్మీయ నేస్తమంటే శునకమే..
- దత్తతకూ ఓ కుక్క ■ అసిస్టెన్స్ డాగ్స్ హవా
- వరల్డ్ జునోసిస్ డే సందర్భంగా

ప్రభాత సమాచారం ప్రత్యేక కథనం-12



11లో

## పండుగలు షురూ



- నేడు తొలి ఏకాదశి ■ మహావిష్ణువుకు ప్రీతికరమైన మాసం
- వైష్ణవ ఆలయాల్లో పూజలు ■ చాతుర్మాస్య వ్రతాలు ప్రారంభం
- కిటకిటలాడనున్న ఆలయాలు ■ ముస్తాబైన ఆలయాలు
- ఏర్పాట్లు చేసిన నిర్వాహకులు ■ పిండివంటలకు ప్రాధాన్యం

# ఆదిలాబాద్‌లో పెచ్చరిల్లుతున్న ల్యాండ్ మాఫియా

- అక్కడ రోజురోజుకూ భూమి పెరుగుతోంది!
- లెక్కలు తేల్చేందుకు రంగంలోకి అధికారులు
- ప్రభుత్వ స్థలాల్లో ప్లాట్లు చేసి విక్రయాలు
- ఖాళీ స్థలం కనిపిస్తే అంతే
- ఎటువంటి వివాదం లేకున్నా సృష్టించడమే..
- అక్రమార్కులకు అధికారుల అండదండలు
- లబోదిబోమంటున్న భూమి యజమానులు
- ఎస్పీ ఆధ్వర్యంలో కొరడా ఝుళిపిస్తున్న పోలీసులు..



■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఒక సర్వే నెంబరు చెప్పి, మరో సర్వే నెంబరులో ప్లాట్లు అమ్ముతూ అమాయకులకు అంటగడుతున్నారు. అక్రమార్కులపై ఇటీవల ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో పోలీసులు భూ మాఫియాపై కొరడా ఝుళిపిస్తుండటంతో అక్రమార్కుల్లో వణుకుపుడుతోంది. వందల ఎకరాల్లో భూమి విస్తరించి ఉన్న ఆదిలాబాద్ అర్బన్ పరిధిలోకి వచ్చే ఖానాపూర్ శివారులోని సర్వే నెం.68కు హద్దులు లేక అదే సర్వే నెంబరుతో చుట్టుపక్కల ప్రభుత్వ స్థలాల్లో ప్లాట్లు చేసి విక్రయించారు. ఏకంగా ఇక్కడ సర్వే నెంబరులో భూమి పరిమాణాన్నే పెంచి అక్రమ పట్టాలు తయారు చేశారు. పోలీసుల ఆదేశంతో క్షేత్రస్థాయిలోనూ హద్దుల గుర్తింపునకు సర్వే ప్రారంభమైంది. జిల్లా కేంద్రానికి ఆనుకొని వందల ఎకరాలు ఉండటం, భూమికి హద్దులు లేకపోవడంతోనే అక్రమ దందాకు తెరలేచింది. ఎవరి భూమి ఎంత ఉంది. ఏ సర్వే నెంబర్ ఎక్కడి వరకు అనే హద్దులను అధికారులు గుర్తించలేదు. ఆ అవసరమే తమకు రాలేదని రెవెన్యూ అధికారులు చెబుతుండగా, వారి సహకారంతోనే ఈ అక్రమ దందా ఏళ్లుగా సాఫీగా సాగుతూ వస్తోంది. ప్లాట్లు కొనుగోలు చేసిన సామాన్యులకు తలనొప్పి వ్యవహారంగా మారింది. జిల్లాలో భూ మాఫియాపై ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేక దృష్టి సారించడంతో కొంత మంది అక్రమార్కులు ఇప్పటికే జిల్లాను వదిలి వెళ్లినట్లు సమాచారం.

11

అధికారులను..

## హడలెత్తించిన కలెక్టర్

- ఐడీఓసీలోని కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ
- 50 మంది ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ
- కలెక్టర్ రాకతో ఉలిక్కి పడ్డ అధికారులు, సిబ్బంది
- అధికారులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి..
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

2

Collector Strict Action



మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఐడీఓసీలోని అన్ని శాఖల అధికారుల కార్యాలయాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కార్యాలయాల రిజిస్టర్లు, రికార్డులు, అధికారుల, ఉద్యోగుల, సిబ్బంది హాజరు పట్టికలు, ఆయా కార్యాలయాల పరిధిలో కొనసాగుతున్న పనుల వివరాలను పరిశీలించారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.

ఎమ్మెల్యే ఏలేటికి సిట్ నోటీసులు..

## విచారణకు రాలేనని బదులు



ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షుల స్టేట్‌మెంట్లను సిట్ అధికారులు సమగ్రంగా సేకరిస్తున్నారు. 2023 ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఫోన్ కూడా ట్యాప్ అయినట్లుగా విచారణలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు ఆయనకు నోటీసులు జారీ చేసి విచారణకు హాజరు కావాలన్నారు. కానీ మహేశ్వర్ రెడ్డి నేడు స్టేట్‌మెంట్ ఇచ్చేందుకు రాలేనని అధికారులకు కబురు పంపారు.



2

## నీటి కుంట నీకెందుకే అంత కడుపు మంట

- నీటిగుంతలో పడి అక్కా, తమ్ముడు మృతి ■ సైకిల్‌పై వెళ్తుండగా ప్రమాదం

నాన్న కొత్త సైకిల్ కొనిచ్చిన సంబరం.. ఆ చిన్నారులకు, కుటుంబానికి ఎంతో సేపు నిలువలేదు.. అదే సైకిల్‌పై వెళ్లిన ఇద్దరు చిన్నారులు వినూత్న(11), విధాత్(9) అనంతలోకాలకు వెళ్లిన విషాద ఘటన ఆదిలాబాద్ జిల్లా మావలలో శనివారం చోటు చేసుకుంది. స్వామి-గీత దంపతులు వ్యవసాయం చేస్తుంటారు. కాగా తండ్రి శుక్రవారం కొత్త సైకిల్ కొన్నాడు. దీంతో పాఠశాలకు వెళ్లకుండా సైకిల్ నడుపుతూ నీటిగుంటలో పడి ఇద్దరు మృతి చెందారు. దీంతో మావలలో విషాదఛాయలు నెలకొన్నాయి.

నకిలీ స్టాంపుల

## తయారీదారుల గుట్టు రట్టు

- డాక్యుమెంట్ రైటర్ ముసుగులో నకిలీ స్టాంపుల తయారీ..
- కంప్యూటర్, డాక్యుమెంట్లు స్వాధీనం ■ ఒకరు అరెస్టు.. పరారీలో మరొకరు
- నిందితులు ఇద్దరూ తండ్రి, కొడుకులు ■ ఇతర జిల్లాల పత్రాలు తయారీ
- వివరాలు వెల్లడించిన ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

Fake stamp paper kingpin

ప్రభుత్వ శాఖలకు సంబంధించిన నకిలీ పత్రాలు, నకిలీ స్టాంపులను తయారు చేసి నకిలీ ధ్రువపత్రాలను సృష్టించిన తండ్రికొడుకులపై కేసు నమోదు చేసినట్లు ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన లాడ్వీ రాహుల్ ఆయన తండ్రి లాడ్వీ బద్రినాథ్‌లు ఇద్దరు కలసి ప్రభుత్వ శాఖలకు సంబంధించి అధికారుల సంతకాలతో కూడిన స్టాంపులు, నకిలీ డాక్యుమెంట్లు, నకిలీ బర్త్ సర్టిఫికెట్లు తయారు చేస్తూ ప్రజలను మోసగిస్తున్నారని తెలిపారు. కాగా బద్రీనాథ్‌ను అరెస్టు చేశామని, రాహుల్ పరారీలో ఉన్నట్లు చెప్పారు.




3



# అధికారులను హడలెత్తించిన కలెక్టర్

- ఐడీఓసీలోని కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ
- 50 మంది ఉద్యోగులకు షోకాజ్ నోటీసులు జారీ
- కలెక్టర్ రాకతో ఉలిక్కి పడ్డ అధికారులు, సిబ్బంది
- విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, జూలై 5 (ప్రభాత సమాచారం)**
జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఐడీఓసీలోని అన్ని శాఖల జిల్లా అధికారుల కార్యాలయాలను శని వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా కార్యాలయాల రిజిస్టర్లు, రికార్డులు, అధికారుల, ఉద్యోగుల, సిబ్బంది హాజరు పట్టికలు, ఆయా కార్యాలయాల పరిధిలో కొనసాగుతున్న పనుల వివరాలను పరిశీలించారు. ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆకస్మిక తనిఖీతో అధికారులు, ఉద్యోగులు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు.

**50 మందికి షోకాజు నోటీసులు జారీ...**
విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన, సమయపాలన పాటించని 50 మంది అధికారులకు, ఉద్యోగులకు షోకాజు నోటీసులు జారీ చేశారు. ప్రత్యేక జిల్లా ఏర్పడిన నాటి నుంచి కలెక్టర్ ప్రభుత్వ కార్యాలయాలను తిరిగి పరిశీలించి విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వివిధ శాఖల అధికారులకు ఇంత పెద్ద మొత్తంలో నోటీసులు ఇవ్వడం ఇదే మొదటి సారి కావడం విశేషం. కలెక్టరేట్ లోని జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో పది మందికి, పంచాయతీ రాజ్ శాఖలో ఐదుగురికి, పౌర సరఫరాల సంస్థలో ఐదుగురికి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖలో ముగ్గురికి, బీసీ వెల్ఫేర్ లో ముగ్గురికి, ఎస్ సీ డెవలప్ మెంట్ శాఖలో ముగ్గురికి, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో ఇద్దరికి, ఏడీ మైనింగ్ కార్యాలయంలో ఇద్దరికి, ఎస్సీ కార్పొరేషన్‌లో ఇద్దరికి, ఆర్అండ్‌బి కార్యాలయంలో ఇద్దరికి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో ఇద్దరికి, వ్యవసాయ శాఖలో ఇద్దరికి, ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో ఇద్దరికి, జిల్లా ట్రెజరీ కార్యాలయంలో ఇద్దరికి, హార్టికల్చర్ కార్యాలయంలో ఒకరికి, తెలంగాణ వైద్య విధ్యన్ పరిషత్, గ్రౌండ్ వాటర్, మైనారిటీ వెల్ఫేర్, ఆడిట్ సెక్షన్, జిఎం ఇండస్ట్రీస్ కార్యాలయాల్లో ఒక్కొక్కరికి షోకాజు నోటీసులు జారీ చేశారు. కలెక్టర్ తనిఖీ సమయంలో కొన్ని శాఖల కార్యాలయాలకు తాళం కూడా తీయకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.

**విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి...**
ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రభుత్వ శాఖల కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రజలకు అవసరమైన సేవలు అందించేందుకు పని చేయాలని, అధికారులు ప్రజలకు చేరువలో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది విధుల పట్ల బాధ్య తగా వ్యవహరించాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి





- పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత
- మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలి
- సంరక్షణ కోసం ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలి
- పార్కులను అభివృద్ధి చేసి పచ్చదనాన్ని పెంచాలి
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జూలై 5 (ప్రభాత సమాచారం)**
పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనందరిదని మొక్కలు నాటి పరిరక్షించడంలో ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. వనమహోత్సవం కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించేందుకు శనివారం నిర్మల్ పట్టణంలోని దివ్యనగర్ పార్కులో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు, మహిళలు, కాలనీ వాసులతో కలిసి జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు జిల్లా కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరిది బాధ్యతగా మొక్కలు నాటడమే కాదు, వాటిని రక్షించడంలో కూడా ప్రతి ఒక్కరు చొరవ చూపాలని పేర్కొన్నారు. మొక్కల సంరక్షణ కోసం ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని, క్రమం తప్పకుండా నీరు పోయాలని, అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం భాగ్యనగర్, శాంతినగర్ ప్రాంతాల్లోని పార్కులను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఉపయోగించని పార్కులను అభివృద్ధి చేసి పచ్చదనాన్ని పెంపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రామారావు, నిర్మల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, బైంసా మున్సిపల్ కమిషనర్ రాజేష్ కుమార్, మెప్మా పీడీ సుభాష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





### ఆదిలాబాద్ జిల్లాలో విషాదం
## నీటి గుంటలో పడి
# ఇద్దరు చిన్నారుల మృతి

**ఆదిలాబాద్, జూలై 5 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో దురదృష్టకరమైన సంఘటన చోటు చేసుకుంది. సైకిల్‌పై వెళ్తుండగా ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి అక్క తమ్ముడు ఇద్దరు చిన్నారులు మృతి చెందారు. మావల గ్రామానికి చెందిన వినూత్న (11), తమ్ముడు విదాత్ (8) గ్రీన్ వ్యాలీ కాలనీలో సైకిల్‌పై వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. ఆకస్మికంగా నీటి గుంటలో పడిపోయిన వారిని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని మృతదేహాలను వెలికి తీశారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్ మార్చురీకి తరలించారు. చిన్నారుల మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. బాధిత కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.

**బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్**
మావలకు చెందిన స్వామి కుమార్తె వినూత్న, కుమారుడు విధాత. సైకిల్ మీద వెళుతుండగా ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ వెంటనే బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇద్దరు చిన్నారులు మృతి చెందడం చాలా బాధాకరమని అన్నారు.



### ఇండ్లు ఉన్నవారికి..
# ఇందిరమ్మ ఇండ్లు

**ఖానాపూర్, జూలై 5 (ప్రభాత సమాచారం)**
ఇండ్లు ఉన్నవారికి, భూస్వాములకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించినారని ఎంసిపిఐయు నిర్మల్ జిల్లా కార్యదర్శి పీటర్ అన్నారు. మండల అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కుమ్మక్కై ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవినీతికి పాల్పడినారని అన్నారు. తహాసిల్దార్, ఎంపీడీవో, కలెక్టర్ కార్యాలయలా ముందు ధర్నాలు చేసి వినతి పత్రాలు సమర్పించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదన్నారు. కలెక్టర్ చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరినారు. సమస్య పరిష్కారం కాకుంటే కోర్టును ఆశ్రయిస్తామని అన్నారు.

# సమ్మెతోనే కార్మికుల హక్కుల పరిరక్షణ

**మందమర్రి, జూలై 5 (ప్రభాత సమాచారం)**
కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను కార్మిక వర్గం ఐక్యంగా సమ్మెతో తిప్పికొట్టాలని, దేశ వ్యాప్త సమ్మెతోనే కార్మికుల పరిరక్షణ సాధ్యమ వుతుందని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు అన్నారు. ఏరియాలోని కెకె 5గనిపై నిర్వహించిన గేట్ మీటింగ్లో కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అనుస రిస్తున్న కార్మిక వ్యతిరేక విధా నాలకు నిరసనగా ఈనెల 9న జేఏసీ ఆధ్వర్యంలో జరుప తలపెట్టిన సమ్మెలో సింగరేణి కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నాలుగు లేబర్ కోడ్‌ల విధానాన్ని రద్దు చేసి, 44 కార్మిక చట్టాలను యదాతదంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం 44 చట్టాలను రద్దు చేసి 4 కోడులుగా విభజించి కార్మిక చట్టాలు, కార్మిక సంఘాలు, వేతన కమిటీలు లేకుండా కార్మికులను కార్మిక సంఘాలను నిర్వీర్యం చేసి కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. 44 కార్మిక చట్టాలను సాధించు కోవడం జరిగిందని, 44 కార్మిక చట్టాల పరిరక్షణకు సమ్మెలో సింగరేణిలో ఉన్న సంఘటిత, అసంఘటిత, అన్ని విభాగాల సింగరేణి కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.



# బోథ్ ఆత్మ చైర్మన్‌గా రాజు యాదవ్

**బోథ్, జూలై 5 (ప్రభాత సమాచారం)**
అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ బోథ్ బ్లాక్ ఫార్మర్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గా గొర్ల రాజు యాదవ్ నియమితులయ్యారు. అదేవిధంగా బోథ్ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి బండారి సుశీల, అశోక్, సుద్దుల లక్ష్మిస్వామి, కొట్టాల సంగీత గంగారెడ్డి, గడ్డల నారాయణ, కస్తూరి శ్రీకాంత్, మడావి గంగారం, షేక్ అబూద్, రహీముద్దీన్ లతో పాటు సోనాల, బజార్హత్నూర్, నేరడిగొండ మండలాల నుంచి మొత్తం 25 మంది సభ్యులు ఈ కమిటీలో ఉన్నారు. రెండు సంవత్సరాల కాలపరిమితితో వీరందరూ పని చేయనున్నారు. నూతన ఆత్మ కమిటీ నియామకానికి కృషి చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్, మాజీ ఎంపీ సోయం బాపూరావు, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డిలకు నూతన చైర్మన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





## నకిలీ స్టాంప్ పేపర్ల
# తయారీదారుల గుట్టు రట్టు

- డాక్యుమెంట్ రైటర్ ముసుగులో నకిలీ స్టాంప్ పేపర్లు
- కంప్యూటర్, హార్డ్ డిస్క్, డాక్యుమెంట్లు స్వాధీనం..
- ఒకరు అరెస్టు.. మరొకరు పరారీ
- నిందితులిద్దరూ తండ్రి, కొడుకులు
- పలు జిల్లాలకు సంబంధించిన వివిధ శాఖల నకిలీ పత్రాలను సృష్టించిన నిందితులు
- వివరాలు వెల్లడించిన ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ శాఖలకు సంబంధించిన నకిలీ పత్రాలు, నకిలీ స్టాంపులను తయారు చేసి నకిలీ ధ్రువపత్రాలను సృష్టించిన తండ్రికొడుకులపై కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని శాంతినగర్ కు చెందిన లాడ్వీ రాహుల్ ఆయన తండ్రి లాడ్వీ బద్రినాథ్‌లు ఇద్దరు కలసి ప్రభుత్వ శాఖలకు సంబంధించి అధికారుల సంతకాలతో కూడిన స్టాంపులు, నకిలీ డాక్యుమెంట్లు, నకిలీ బర్త్ సర్టిఫికెట్లు తయారు చేస్తూ ప్రజలను మోసగిస్తున్నారని తెలిపారు. కాగా బద్రీనాథ్‌ను అరెస్టు చేశామని, రాహుల్ పరారీలో ఉన్నట్లు చెప్పారు. కంప్యూటర్, ప్రింటర్, స్టాంప్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. తండ్రి, కొడుకులు ఇద్దరు కలిసి కొన్నేళ్లుగా గుట్టుచప్పుడు కాకుండా ఫేక్ సర్టిఫికెట్లు తయారు చేస్తున్న సంగతి పోలీసుల దృష్టికి వచ్చింది. దీనిపై నిఘా వేసి స్థావరంపై దాడి చేసి కంప్యూటర్, 19 జీబీ హార్డ్ డిస్క్, ప్రభుత్వ పథకాలకు లబ్ధి చేకూర్చే పలు కీలక మైన సర్టిఫికెట్లను పోలీసులు స్వాధీనపరుచుకున్నారు.

**నిందితులిద్దరూ తండ్రి, కొడుకులు..**

ఆదిలాబాద్‌లో శనివారం ఎస్పీ అఖిల్ మహల్ మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. నిందితులైన లాడ్వీ రాహుల్ కుమార్, ఆయన తండ్రి లాడ్వీ బద్రీనాథ్ ఇద్దరు కలిసి ప్రభుత్వ శాఖలకు సంబంధించి అధికారులు సంతకాలతో కూడిన స్టాంపులు, నకిలీ డాక్యుమెంట్లు, నకిలీ బర్త్ సర్టిఫికెట్లు తయారు చేస్తూ ప్రజలను మోసగిస్తున్నారని తెలిపారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపాలిటీ, రిజిస్ట్రేషన్, పంచాయతీరాజ్, మున్సిపల్ కౌన్సిల్ ఆఫీసులకు సంబంధించి నకిలీపత్రాలు,స్టాంపులు తయారు చేస్తున్నారు.

**ఒకరి అరెస్టు.. మరొకరు పరారీ..**

నిందితుడు లాడ్వీ రాహుల్ కుమార్ పరారీలో ఉన్నాడని, ఆయన తండ్రి లాడ్వీ బద్రీనాథ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. ఒక కంప్యూటర్, స్కానర్, హార్డ్ డిస్కులతో పాటు వీటికి ఉపయోగించే పరికరాలను, కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడిన కంప్యూటర్, స్కానర్, స్టాంప్ పేపర్లను నిజనిర్ధారణ కోసం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపుతున్నట్టు తెలిపారు. ఈ స్కాంను



బయటపెట్టిన సీసీఎస్ సీఐ చంద్ర శేఖర్, వన్ టౌన్ ఎస్ఐ బి.సునీల్ కుమార్‌ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో డీఎస్పీ జీవన్ రెడ్డి, సీసీఎస్ సీఐ చంద్రశేఖర్,వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముధోల్ నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద పీట

- పుష్కరాల నాటినికి ఆలయ పునర్నిర్మాణం చేయాలి
- లేనిపక్షంలో ఆందోళన తప్పదు..
- త్వరలో 30 పడకల ఆస్పత్రి, లిఫ్ట్ పనులు ప్రారంభం
- ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**ముథోల్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వాలు ఆసరా ఆలయ అభివృద్ధి విషయంలో చిన్నచూపు చూస్తున్నాయని, 42 కోట్ల రూపాయల నిధులు తక్షణమే విడుదల చేయాలని, ఆలయ పునర్నిర్మాణం చేపట్టే వరకు ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శనివారం తాసిల్దార్ కార్యాలయంలో 36 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆలయ పునర్నిర్మాణం చేపట్టకపోతే వచ్చే దసరా దీపావళి రోజుల్లో నిరాహార దీక్షకు పూనుకుంటానని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 2027 జూన్ లో గోదావరి పుష్కరాలు వస్తున్నాయని కోట్లాది భక్తులు వస్తున్నందున ప్రభుత్వం ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వెనక్కి మళ్ళీన నలభై రెండు కోట్లు నిధులను తక్షణమే ఇవ్వాలన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల బాసర అభివృద్ధికి నోచుకోలేదని, అడెల్లిలో 50 కోట్లతో ఆలయ నిర్మాణం పూర్తయిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా రైతాంగ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని బాసర లిఫ్ట్ ఇరిగేషన్ మోటర్లు, కాలువలు మరమ్మతులు చేపట్టడంతో గతం కంటే భిన్నంగా 1600 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. లిఫ్ట్ ఇరిగేషన్ కు త్వరలో కోటి 12 లక్షల రూపాయల నిధులు మంజూరు కానున్నాయని, టెండర్లు వేసి పనులు చేపడతామని చెప్పారు. ఈ విషయంలో ఉత్తంకుమార్ పలుమార్లు కలవడం జరిగిందన్నారు. నాలుగు కోట్ల రూపాయలతో అమ్మవారి క్షేత్రంలో పై పడకల ఆసుపత్రిని కడతామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో బాసర రైల్వే స్టేషన్ ను ఆధునికరించామని వచ్చే సంవత్సరం వరకు డబుల్ లైన్ పూర్తి చేస్తామన్నారు. వందేమాతరం ఎక్స్ప్రెస్ బాసర నుండి వెళ్లే విధంగా కేంద్ర ప్రభుత్వానికి విన్నవించినట్లు చెప్పారు. అదేవిధంగా వచ్చే సంవత్సరం కేంద్రీయ విద్యాలయాన్ని ప్రారంభించి తీరుతామన్నారు. త్వరలో బాసరకు 100 గదుల ఆధునీకరణ పూర్తయిన సందర్భంగా శాఖ మంత్రి కొండా సురేఖ రామన్నరని, ఆలయానికి సంబంధించిన పలు సమస్యలను చెబుతామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు నెరవేర్చాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్‌తో పాటు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



## పేద ఆడపిల్లల పెళ్లిళ్లకు
# అండగా కల్యాణ లక్ష్మి
### చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**నేరడిగొండ, జూలై 5 (ప్రభాత సమాచారం)**

పేద ఆడ బిడ్డల పెళ్ళిళ్లకు అండగా నిలిచేలా మాజీ సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ పథకాలు తీసుకొచ్చారని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని రైతు వేదికలో శనివారం కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... లబ్ధిదారులు పథకాల లబ్ధి పొందేందుకు మధ్య దళారులను నమ్మవద్దన్నారు. నేరుగా లబ్ధిదారులకు పథకాలు అందేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు బొడ్డు గంగారెడ్డి, బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్, డైరెక్టర్లు, పలువురు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

**చెక్కుల పంపిణీలో ప్రోటోకాల్ రగడ...**

నేరడిగొండ మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ బీఆర్ఎస్ నాయకుల మధ్య ప్రోటోకాల్ రగడ చోటుచేసుకుంది. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అధికారులు ప్రోటోకాల్ ఉన్న వ్యక్తుల్ని పిలవకపోగా బీఆర్ఎస్ నాయకులే వేదికను ఆక్రమించుకొని ప్రోటోకాల్ ఉన్న నాయకులను కించపరిచారని కాంగ్రెస్ నాయకులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కలుగచేసుకుని ఇక్కడ సీనియర్లకే ప్రాధాన్యత ఉంటుందని మీరు జూనియర్లు అంటూ మాట్లాడడం కాంగ్రెస్ నాయకులకు కించపరిచే విధంగా ఉందని భావించి ఎమ్మార్వోతో వాగ్వివాదానికి దిగారు. అనంతరం ఎమ్మెల్యే కలుగజేసుకొని వేదికపైకి పదవిలో ఉన్న నాయకులను పిలిచి గొడవను సద్దుమణిగేలా చేశారు. అనంతరం చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించారు.

## ఘనంగా ఎమ్మెల్యే పాల్వాయి
# జన్మదిన వేడుకలు

**కాగజ్‌నగర్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పుట్టినరోజు వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సర్ సిల్క్ కాలనీలో ఎమ్మెల్యే నివాసం వద్ద మున్సిపాలిటీ పారిశుద్ధ కార్మికులు, చిన్నారులతో కలసి బిజెపి నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకలలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు ధోనీ శ్రీ శైలం, పట్టణ అధ్యక్షుడు శివకుమార్, దళిత మోర్చా పట్టణ అధ్యక్షులు చిప్పకుర్తి శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# మహిళా శక్తి భవన్ పనులను వేగవంతం చేయాలి

**కుమ్రుంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే - భవన నిర్మాణ పనుల పరిశీలన**



**ఆసిఫాబాద్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో చేపట్టిన మహిళా శక్తి భవన్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు.జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న జిల్లా మహిళా శక్తి భవనం పనులను శనివారం పంచాయతీ రాజ్ ఈఈ అజ్మీర కృష్ణతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నదని చెప్పారు. రూ.5 కోట్ల ప్రత్యేక నిధులతో భవన పనులను ప్రారంభించామన్నారు. యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలన్నారు. అక్టోబరు నెల చివరి వారంలోగా పనులు పూర్తి చేసి ప్రభుత్వానికి అప్పగించాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. పనులలో నాణ్యత ఉండేలా ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలోని జన్కాపూర్‌లో గల ఆర్ఆర్ కాలనీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలించారు. పనులు వేగంతం చేయాలని, బేసిమెంట్ వరకు పూర్తి చేసుకున్న వారి వివరాలు పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. దీంతో ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ అవుతాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గజానంద్ పాల్గొన్నారు.




### ఆదిలాబాద్‌లో మళ్లీ పోడు రగడ

## పోడు రైతుల జోలికి వస్తే

# ఎంతకైనా తెగిస్తాం

**పోడు రైతులతో కలిసి రోడ్డుపై బైఠాయించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్**





**ఇచ్చోడ, జూలై 5 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలో మళ్లీ పోడు రగడ మొదలైంది. పోడు సాగుచేసే రైతులను అడ్డుకునేందుకు వచ్చిన అటవీ శాఖ అధికారులకు వ్యతిరేకంగా రైతులు ఆందోళన దిగడంతో వారికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మద్దతు పలికారు. ఇచ్చోడ మండలంలోని కేశవ్‌పట్నం, బాబ్జిపెట్ పోడు రైతు లను అటవీ అధికారులు గత కొన్ని రోజులుగా ఇబ్బం దులు పెడుతున్న విషయాన్ని రైతులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టి కి తీసుకెళ్లారు. దీంతో శనివారం బాబ్జి పెట్ వద్ద ఎమ్మె ల్యే స్వయంగా రైతులతో కలిసి రోడ్డుపై బైఠాయించారు. దీంతో కాసేపు ఉద్రిక్తత నెలకొంది. తమ కోసం రోడ్డుపై బైఠాయిం చిన ఎమ్మెల్యేపై పోడు రైతులు హర్షం వ్యక్తం చేశారు. అనం తరం అధికారులు వెను తిరగడంతో రైతులు ఆందోళన విర మించారు. మాట్లాడుతూ.. పోడు రైతుల ఆవేదనను విన్న మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వమే అందరికి పోడు పట్టాలు అంది స్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే అన్నారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పోడు రైతుల సమస్య పట్టించు కోవడం లేదన్నారు. అటవీ అధికారులు పోడు రైతులను ఇబ్బందులు పెడితే సహించబోమని అవసరం అయితే రైతుల కోసం ఎంతకైనా తెగిస్తామని స్పష్టం చేశారు.

---

### ఇంటిగ్రేటెడ్ బిఏ-బీఈడీ కోర్సులో

## ప్రవేశాలకు ఆహ్వానం

**లక్షెట్టిపేట, జూలై 5 (ప్రభాత సమాచారం)**

లక్షెట్టిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నాలుగేళ్ల సమీకృత కోర్సైన బిఏ-బీఈడీ కోర్సులో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశ ప్రక్రియ ప్రారంభమైంది. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపల్ డా. సంతోష్ మహాత్మా శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షకు హాజరై ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ కోర్సుకు అర్హులని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. వివరాల కోసం కళాశాల వెబ్ సైట్‌ను సందర్శించవచ్చని, ప్రిన్సిపాల్‌ను 97032 67 391 నంబర్‌లో, ఐటీఏపీ కో ఆర్డినేటర్‌ను 991285 2567 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

## మోడల్ స్కూల్‌లో ఖాళీల భర్తీ

**ఆసిఫాబాద్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి మిగిలిన సీట్లను భర్తీ చేయనున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గం మహేశ్వర్ తెలిపారు. గతంలో ఆదర్శ పాఠశాల ఆరో తరగతి ప్రవేశ పరీక్ష రాసి సీటు రానివారు అర్హులని తెలిపారు.

## ట్రిపుల్ ఐటీకి వెల్గనూరు విద్యార్థి

**దండేపల్లి, జూలై 5 (ప్రభాత సమాచారం)**

దండేపల్లి మండలం వెల్గనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన మ్యాన అక్షయ బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి తెలిపారు. ట్రిపుల్ ఐటీ కి ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు.

---

## ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమే వర్గీకరణ



**ఆసిఫాబాద్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

ఎమ్మార్పీఎస్ పోరాట ఫలితమే ఎస్సీ వర్గీకరణ అని ఆ సంఘం జిల్లా ఇన్చార్జి గుండా థామస్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సందీప్‌నగర్‌లో ఆ సంఘం నాయకుడు జయరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా పండుగకు జాతీయ ఉపాధ్యక్షుడు రేగుంట కేశవరావుతో కలిసి హాజరయ్యారు. సంఘం జెండా గద్దె నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం థామస్ మాట్లాడుతూ... జాతిని శక్తివంతంగా తయారు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. వర్గీకరణ పోరాటంలో ప్రాణ త్యాగాలు,జైలు శిక్షలు,లాంటిదెబ్బలకు గురైన సంఘటనను గుర్తు చేశారు. ఎమ్మార్పీఎస్ మరింత బలోపేతం చేసేందుకు ముందుకు రావాలని కోరారు.

ఎమ్మార్పీఎస్ వార్డు కమిటీ అధ్యక్షుడిగా మోతే జాన్, ఉపాధ్యక్షులుగా మాటూరి కుమార్, నితిన్ ప్రధాన కార్యదర్శులుగా నీరజ్, నిఖిత్, చంద్ర శివ, ప్రచార కార్యదర్శిగా సత్యనారాయణ, కోశాధికారిగా కిరణ్, కార్యవర్గ సభ్యులుగా దుర్గాప్రసాద్, సురేష్ ,బాలేష్ ను సీనియర్ నాయకుడు వేముర్ల పోశం సమక్షంలో నియమించారు. ఈ కార్యక్రమంలో భాగ్య లక్ష్మి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## గురుపౌర్ణమి సందర్భంగా బాసరకు ప్రత్యేక బస్సు



**ఆసిఫాబాద్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

టీజీఎస్ ఆర్టీసీ ఆధ్వర్యంలో గురు పౌర్ణమిని పురస్కరించుకొని ఈనెల 10వ తేదీన ఆసిఫాబాద్ నుండి బాసరకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఎక్స్ ప్రెస్, సూపర్ లగ్జరీ బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అక్షరాభ్యాసం చేయించుకునే ప్రజలు ఈ అవకాశాన్న సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి దర్శనానికి వెళ్లే ప్రయాణికులకు మంచి అవకాశం అని తెలిపారు. ఈనెల 10వ తేదీన ఆసిఫాబాద్ నుండి ఉదయం 7 గంటలకు బయలుదేరుతుందని అదే రోజు సాయంత్రం 7 గంటలకు ఆసిఫాబాద్ చేరుకుంటుందని తెలిపారు. ఒక్కరికి టికెట్ రాను, పోను ఎక్స్ ప్రెస్ కు రూ. 800, సూపర్ లగ్జరీకి రూ.1040 ధరలు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 9959226006 సంప్రదించాలని ఆయన సూచించారు.

---



### మహిళలు స్వయం

## ఉపాధిలో రాణించాలి

**ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్**

**రెబ్బెన, జూలై 5 (ప్రభాత సమాచారం)**

మహిళలు స్వయం ఉపాధిలో రాణించాలని ఏఎస్పీ చిత్తరంజన్ రెబ్బెన మండలం గోలేటిలో పసుధ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని వరంగల్ జోన్ ఎన్ఫోర్స్మెంట్ ఏఎస్పీ అచ్చేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ... మహిళల్లో ఆత్మ గౌరవం ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఈ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మహిళలకు టైలరింగ్ ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించి వారిలో ఆర్థిక పరిపుష్టి కల్పించడమే వసుధ స్వచ్ఛంధ సేవా సంస్థ లక్ష్యమని సంస్థ సభ్యురాలు ఉమ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ కన్వీనర్ సొల్లు లక్ష్మీ, ఎస్ఐ చంద్రశేఖర్, మహిళలు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఎస్సైలు

**బెజ్జూర్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

బెజ్జూర్, పెంచికల్‌పేట్‌నూతన ఎస్ఐలుగా ఎండి సర్తజ్ పాషా, అనిల్ ఆయా పోలీస్ స్టేషన్‌లలో శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. అంతకు ముందు జిల్లా ఎస్పీ కాంతిలాల్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుత్యం అందజేశారు. ఈ సందర్భంగా ఇద్దరు ఎస్సైలకు ఎస్పీ శుభాకాంక్షలు తెలిపారు. బెజ్జూర్ ఎస్సైగా పనిచేసిన ప్రవీణ్ ఉట్నూర్ ఎస్సైగా, పెంచికలపేట ఎస్సైగా పని చేసిన కొమురయ్య జిల్లా ఆఫీసు బదిలీపై వెళ్లారు.





---

# రౌడీషీటర్లు.. సత్ప్రవర్తనతో మెలగాలి

**బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్**



**బెల్లంపల్లి, జూలై 5 (ప్రభాత సమాచారం)**

సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లు నేర ప్రవృత్తిని వీడి సత్ప్రవర్తన కలిగి సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని, లేకుంటే కఠినమైన చర్యలు తప్పవని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ హెచ్చరించారు. సర్కిల్ కార్యాలయంలో శనివారం రౌడీషీటర్లకు నిర్వహించిన కౌన్సిలింగ్‌లో ఆయన మాట్లాడారు. గతంలో చేసిన నేరాలను పక్కనపెట్టి, మంచిగా బ్రతకడానికి పోలీస్ శాఖ సహకరిస్తుందని, ఇదే సమయంలో ప్రవర్తనలో మార్పు రాకపోతే, కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. రౌడీషీట్ లు కలిగి ఉన్న ప్రతి ఒక్కరి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా ఉపేక్షించే ప్రసక్తే లేదనీ తేల్చి చెప్పారు. రౌడీ షీటర్ల మూలంగా వారి కుటుంబ సభ్యులు, పిల్లల భవిష్యత్తు అంధకారమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో డాక్టర్ల పిల్లలు డాక్టర్లు, పోలీసుల పిల్లలు పోలీసులు అవుతు న్నారనీ, రౌడీ షీటర్ల పిల్లలు మిమ్మల్ని అనుసరిస్తే వారు నేరస్తులుగా మారే ప్రమాదం ఉందనీ ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నేర ప్రవృత్తిని వీడి సమాజ హితానికి కృషి చేయాలని సూచించారు. నేర ప్రవృత్తి ని వీడి, సత్ప్రవర్తనతో జీవించే వారికి పోలీసు శాఖ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. రౌడీ షీటర్లలో సంపూర్ణమైన మార్పు వస్తే, ఉన్నతాధికారుల సూచనల మేరకు రౌడీ షీట్ లను తొలగించే విషయాన్ని కూడా పరిశీలిస్తామని , గతాన్ని మరిచి, కొత్త జీవితాన్ని ప్రారంభించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శశిధర్ రెడ్డి, ఎస్ఐ రాజశేఖర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక క్షేత్రాలకు నిర్మల్ ఆర్టీసీ డిపో ప్రత్యేక బస్సులు



**నిర్మల్, జూలై 5 (ప్రభాత సమాచారం)**
ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి ఆధ్యాత్మిక క్షేత్రాలయినా కాణిపాకం, అరుణాచలం, పలని, పాతాళషెంబు, మధుర మీనాక్షి, రామేశ్వరం, శ్రీరంగం, భద్రాచలం, అన్నవరం, శ్రీశైలం ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపోమేనేజర్ పండరి తెలిపారు. ఈ నెల 10న గురుపౌర్ణిమ సందర్భంగా అరుణాచల గిరిప్రదక్షిణ కోసం నిర్మల్ నుండి 9వ తేదీ మధ్యాహ్నం ఒంటి గంటలకు అరుణాచలంకు బస్సు నడుపుతున్నట్లు ఆయన తెలిపారు. బస్సు 9 వ తేదీన నిర్మల్ నుండి బయలుదేరి 10 తేదీ ఉదయం 7 గంటలకు కాణిపాకం చేరుకుంటుందని వరసిద్ది వినాయక దర్శనం అనంతరం వెల్లూరు గోల్డెన్ టెంపుల్ దర్శనం సాయంత్రం అరుణాచలం చేరుకుంటుంది. అక్కడ అరుణాచలేశ్వరుని దర్శనం గిరిప్రదక్షిణ ముగించుకొని మరుసటి రోజు బయలు దేరి గద్వాల్ జిల్లా అలంపూర్ జోగులాంబను దర్శించుకొని నిర్మల్ చేరుకుంటుందని ఆయన తెలిపారు. బస్సు చార్జీ ఒకరికి 4900/- ఉంటుందని తెలిపారు. భోజన వసతి ఖర్చులు ప్రయాణికులే పెట్టుకోవాలని సూచించారు. మరొక బస్సు 16 జులై రోజు నిర్మల్ నుండి బయలుదేరి కాణిపాకం, అరుణాచలం, పలని, పాదాలషెంబు కరంగిల్ మాల, మధుర మీనాక్షి, రామేశ్వరం, శ్రీరంగం రంగనాయ విష్ణు మూర్తి దర్శనం చేసుకొని 21 తేదీ సాయంత్రం నిర్మల్ చేరుకుంటుందని ఆయన తెలిపారు. ఈ ప్యాకేజ్ ఒకరికి 7500/- ఉంటుందని భోజన, వసతి ఖర్చులు ప్రయాణికులే భరించాలని ఆయన తెలిపారు. అలాగే 9 జులై రోజు రాత్రి 8 గంటలకు శ్రీశైలం నడుపుతున్నామని నిర్మల్ నుండి రాత్రి 8 గంటలకు బయలుదేరి ఉదయం శ్రీశైలం చేరుకొని దర్శనం చేసుకొని సాయంత్రం శ్రీశైలం నుండి బయలుదేరి తెల్లవారుజామున నిర్మల్ చేరుకుంటుందని ఛార్జి ఒకరికి 2250/- రూపాయలు ఉంటుందని తెలిపారు. ఇవి కాకుండా వీటి తర్వాత భద్రాచలం, అన్నవరం, ప్రయాగ్ రాజ్, అయోధ్య, కాశీ, మొదలగు పుణ్య క్షేత్రలకు ప్రత్యేక బస్సులు నడుపుతామని ప్రయాణికు ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరచుకొని మీ మొబైల్‌లో కానీ రిజర్వేషన్ కౌంటర్‌లో టికెట్ బుక్ చేసుకోవాలన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపీడీఓ

**దండేపల్లి, జూలై 5 (ప్రభాత సమాచారం)**
దండేపల్లి మండలంలోని అన్ని గ్రామాలలో చేపట్టిన ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని స్థానిక ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. శనివారం ఆ మండలంలోని పాత, కొత్త మామిడిపల్లి గ్రామాలలో ఆయన పర్యటించారు. బేస్మెంట్ వరకు పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. బేస్మెంట్ వరకు పూర్తి చేసిన లబ్ధిదారుల బ్యాంకుకు ఖాతాలలో డబ్బులు జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు ఉన్నారు.

## రోడ్డు వెడల్పులో భాగంగా 12న చెట్ల తొలగింపునకు వేలం పాట

### ఆర్అండ్‌బీ కార్యనిర్వహక ఇంజనీర్

**మంచిర్యాల, జూలై 5 (ప్రభాత సమాచారం)**
హైదరాబాద్ - కరీంనగర్ - దందా రోడ్డు 251/9 నుండి 255/7 కి. మీ. (మంచిర్యాల ఐ.బి. నుండి శ్రీనివాస గార్డెన్) వరకు రోడ్డు వెడల్పులో భాగంగా ఇరువైపులా గల 63 చెట్లను తొలగించేందుకు వేలం పాట నిర్వహించడం జరుగుతుందని రహదారులు భవనాల శాఖ కార్యనిర్వహక ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 12వ తేదీ సాయంత్రం 4 గంటలకు జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో రెండవ అంతస్తులోని రూమ్ నం.26లోని రహదారులు భవనాల శాఖ కార్యాలయంలో నిర్వహించే వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు.

# రైతులకు సరిపడా యూరియా అందజేయాలి

**నెన్నెల, జూలై 5 (ప్రభాత సమాచారం)**
నెన్నెల మండల రైతులకు సరిపడా యూరియా ఇవ్వాలని నెన్నెల బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంజాల సాగర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో నెన్నెల వ్యవసాయ అధికారి సుప్రజకు శనివారం వినతి పత్రం అందజేశారు. మండలంలో కనీసం యూరియా బస్తా దొరకడం లేదని ఉన్న లింకులు పెట్టి ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు మాత్రం యూరియా సరిపడా ఉందంటున్నారని, లింకు లేకుండా ఎవరూ ఇవ్వడం లేదని ఆరోపించారు. అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. బస్తా ఒక్కంటికి రూ.320నుంచి 350 వరకు అమ్ముతున్నా ఎవరు పట్టించు కోవడం లేదని వాపోయారు. మండలానికి వచ్చిన యూరియా ఇక్కడి రైతులకు కాకుండా పక్కా మండలాలకు వెళ్లిందన్నారు. సరిపడా యూరియా ఉంటే రైతులు ఎందుకు లైన్లలో ఉంటారని



ప్రశ్నించారు. అధికారులు రైతులకు సరిపడా యూరియా ఇవ్వకుంటే ప్రతీ రోజు ప్రభుత్వ కార్యాలయాల ముందు ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంచెందర్, ప్రతాపరెడ్డి, ఇబ్రహీం, తిరుపతి, సున్నం రాజు, మాజీ సర్పంచులు మల్లేష్, శంకర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**మందమర్రి, జూలై 5 (ప్రభాత సమాచారం)**
ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి పథకం అండగా నిలుస్తుందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉపేందర్ గౌడ్ అన్నారు. శనివారం పట్టణ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధిత కుటుంబానికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆయన అందజేసి మాట్లాడారు. పట్టణంలోని 8వ వార్డుకి చెందిన ముదారపు తిరుపతి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి మంజూరైన 60,000 రూ. చెక్కును కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొత్కు సుదర్శన్, ఎర్ర రాజు, గణేష్, తిరుపతి, శేఖర్‌లు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులు సమ్మెకు దూరంగా ఉండాలి

### ఏరియా జీఎం దేవేందర్



**మందమర్రి, జూలై 5 (ప్రభాత సమాచారం)**
జాతీయ కార్మిక సంఘాలు జులై 9న తలపెట్టిన ఒకరోజు దేశవ్యాప్త సమ్మెకు సింగరేణి కార్మికులు దూరంగా ఉండి యధావిధిగా విధులకు హాజరు కావాలని సింగరేణి ఏరియా జీఎం దేవేందర్ కోరారు. జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో జులై 9న ఒకరోజు సమ్మెకు పిలుపునిస్తూ సింగరేణి కార్మికులు సమ్మెలో పాల్గొనాలని కోరుతున్నారని, సమ్మె డిమాండ్లలో సింగరేణి కార్మికులకు సంబంధించినవి లేవని, సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉన్నందున కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం ఉందా ఆలోచించాలని ఆయన సూచించారు. ఇప్పటికే వివిధ కారణాలతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి, ఓవర్ బర్డెన్ తొలగింపులో వెనుకబడి ఉన్నామని, జులై, ఆగష్టు నెలల్లో వర్షాల ప్రభావం వల్ల ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలుగుతుందని, లక్ష్యసాధనకు ప్రతీ రోజు సాధించే బొగ్గు ఉత్పత్తి ఎంతో తోడ్పాటునందిస్తుందన్నారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి సాధిస్తూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. ఒక్క రోజు సమ్మెతో సంస్థకు సుమారు రూ.76 కోట్లు నష్టం వాటిల్లనుండగా, కార్మికులు వేతనాల రూపంలో సుమారు రూ.13.07 కోట్లు కోల్పోతారని అంతే కాకుండా 1.92 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి నష్టం వాటిల్లనుందని, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని సంబంధం లేని అంశాలతో చేపడుతున్న సమ్మెకు కార్మికులు దూరంగా ఉండి, యధావిధిగా విధులు నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సమ్మెను జయప్రదం చేయండి



**నిర్మల్, జూలై 5 (ప్రభాత సమాచారం)**
కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల9న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి రాజన్న పిలుపునిచ్చారు. శనివారం జిల్లాలోని వివిధ కార్మికులతో సమావేశం నిర్వహించి సమ్మె పోస్టర్లను విడుదల తీశారు. కార్మికులకు పని భద్రత కూలీరేట్ల పెంపు లేబర్ కోడ్ చట్టాలు రద్దు చేయడం వంటి డిమాండ్లతో ఈ సమ్మె నిర్వహిస్తున్నందున కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు భూమేష్ భూషణ్ గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో భారీ వర్షం

**ఆదిలాబాద్, జూలై 5 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాలలో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఉదయం నుండి వాతావరణం చల్లగా ఉండగా. తేలికపాటి జల్లులు కురిసాయి. సాయంత్రం సమయంలో భారీ వర్షం కురిసింది. దీంతో మార్కెట్ ప్రాంతంలో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. అదేవిధంగా పలు మండలాల్లో సైతం వర్షం కురిసింది.. వర్షంతో పాటు భారీగా ఈదురు గాలులు వీయడంతో పలు చోట్ల భారీ వృక్షాలు నేల కూలాయి, పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.. లోతట్టు ప్రాంతాల్లోని కాలనీల్లోకి వర్షపు నీరు చేరింది. కురుస్తున్నది. ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లాలో ఈవీఎంల భద్రతకు పకడ్బందీ చర్యలు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జూలై 5 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని నస్పూర్‌లో గల ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం ఈ.వి.ఎం. గోదాము వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యల ను ఎన్నికల విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈవిఎం గోదాము వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని, సి.సి. కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.



# గిరిజన నిరుద్యోగ యువతకు ప్రైవేట్‌లో ఉద్యోగాలు




**ఇంద్రవెల్లి, జూలై 5 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లాలో గ్రామీణ ప్రాంతానికి చెందిన గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు ప్రైవేట్ సంస్థలతోపాటు వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించామని ఐటీడీఏ జేడీఎం నాగభూషణ్ వెల్లడించారు. శనివారం ఉట్నూర్ ఐటీడీఏ ఆధ్వర్యంలో ఇంద్రవెల్లి మండలంలోని మహిళా సమైక్య(ఐకేపీ) కార్యాలయంలో మినీ జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ జాబ్ మేళాకు 128 మంది గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు హాజరయ్యారని తెలిపారు. వివిధ కంపెనీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించిన ఇంటర్వ్యూలో 91మందిని ఎంపికచేశారని వివరించారు. జీ4ఎస్, విప్రో సాఫ్ట్ వేర్ సంస్థలో 24 మంది, కేఎల్ గ్రూప్ సంస్థలో 19 మంది, వివిధ రకాల సంస్థలో 48 మంది ఎంపికయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎం మల్లేష్, ఐకేపీ ఏపీఎం రామారావ్, జేఆర్పీ గైక్వాడ్ సంజీవ్ కుమార్, కేఎల్ గ్రూప్ హెచ్ ఆర్ విష్ణు, జీ4ఎస్ సెక్యూరిటీ హెచ్ ఆర్ ప్రభు, ఐకేపీ సీసీ శ్రీరామ్ బామ్నే, తదితరులు పాల్గొన్నారు.



### ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు
## ప్రొసీడింగ్ కాపీల అందజేత

**రెబ్బెన, జూలై 5 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని రెబ్బెన మండలం కైరిగూడ గ్రామపంచాయతీలో శనివారం ఇందిరమ్మ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను కాంగ్రెస్ నాయకులు అజ్మీరా ఆత్మారామ్ నాయక్ అందజేశారు. ముందుగా కొబ్బరికాయ కొట్టి నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ.. అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు. అర్హులైన వారు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ
## పనులను పరిశీలించిన కలెక్టర్



**ఆసిఫాబాద్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

ఆసిఫాబాద్ మండలం జనకాపూర్ ఆర్ఆర్ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కొమురంభీం జిల్లా కలెక్టర్ వేంకటేశ్ దౌత్రే శనివారం పరిశీలించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇండ్లను అందిస్తామని, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. బేస్‌మెంట్ వరకు పూర్తయిన ఇండ్ల వివరాలను పోర్టల్‌లో నమోదు చేస్తే ప్రతి సోమవారం నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. లబ్ధిదారులు ఉచిత ఇసుకను వినియోగించుకోవాలన్నారు.

### పాడి పరిశ్రమ అభివృద్ధికి
## నిధులు కేటాయించాలి



**ఆదిలాబాద్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన ఆదివాసీలు ఎక్కువగా ఉన్నారని, పాడి పరిశ్రమ అభివృద్ధికి నిధులు కేటాయించాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణ కోరారు. ఆమె శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ప్రజలకు ఉన్న పలు సమస్యలను వివరించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు నవీన్ రెడ్డి, కనక ప్రతిభ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## మనస్తాపంతో బలవన్మరణం

**సోన్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన భోజవ్వ (54)మనస్తాపంతో ఆత్మహత్య చేసుకుంది. కుమారుడు, కోడలు తరచూ గొడవలు పడుతుండడంతో భోజవ్వ ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి చికిత్సపొందుతూ మృతి చెందింది.

## ఘనంగా మొహర్రం వేడుకలు



**జైనూర్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో పట్నాపూర్ కరీం గూడ గ్రామంలో మొహర్రం ఉత్సవాలు జరుపుకున్నారు. హాజ్రాట్ బారా ఇమామ్ దేవస్థానంలో శనివారం జరుపుకున్నారు. ప్రతి ఒక్కరూ కలసి ఆడుకుంటారు ప్రతి సంవత్సరం ఈ ఉత్సవాలు జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు వాచే భక్తులో సవారిలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. గత సంవత్సరం సమర్పించుకున్నారు వచ్చిన భక్తులకు దేవస్థానం వారు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పూట వచ్చె భక్తులకు ఏ లోటు లేకుండా అన్ని సౌకర్యాలు చేయడం జరిగిందని దేవస్థానం వ్యవస్థాపకుడు సాయద్ సాజిద్ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

### మున్సిపల్ కమిషనర్‌తో
## మహిళల వాగ్వాదం

**నిర్మల్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్‌ను కోరన్నపేట చెందిన ఎం లక్ష్మీతో పాటు మరో మహిళ మహిళలు తమకు జరుగుతున్న అన్యాయాలపై నిలదీశారు. కురున్నపేట వార్డులో తమ సొంత ఇంటి స్థలంలోని అన్ని అనుమతులు తీసుకొని ఇల్లు నిర్మిస్తే మున్సిపల్ అధికారులు ఇంటి పనులను ఆపడం మానసిక ఆవేదనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు నచ్చని వారు ఫిర్యాదు చేస్తే తమ ఇండ్లు కులగోడతారా మేం ఫిర్యాదు చేస్తాం మీరు ఇండ్లన్నీ కుల కొట్టు రండి అంటూ వాగ్వివాదానికి దిగారు. అధికారులకు డబ్బులు ఇవ్వకపోవడం వల్లనే పేదవాళ్ల మాపై కక్ష సాధింపు చర్యలు తీసుకుంటున్నారని తమకు న్యాయం చేయకపోతే ఇక్కడే కూర్చుంటామని హెచ్చరించారు.





## ఆక్రమణదారులపై కఠిన చర్యలు

**నిర్మల్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

నిర్మల్‌లోని ప్రధాన రహదారులపై తోపుడు బండ్లు సంచార వ్యాపారులు రోడ్లను ఆక్రమించుకోవడం సరి కాదని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ హెచ్చరించారు. శనివారం పాత బస్టాండ్ కొత్త బస్టాండ్, మినీ ట్యాంక్ బండ్ పరిసరాలలో రోడ్లపైకి వచ్చేసి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్న వ్యాపారాలను హెచ్చరించారు. పోలీస్ పురపాలక శాఖ నియంత్రణ సరిహద్దులకు అనుగుణంగా వ్యాపారాలు చేసుకోవాలన్నారు. ఇందులో కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

### రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు
## బెల్లంపల్లి విద్యార్థి ఎంపిక



**బెల్లంపల్లి, జూలై 5 (ప్రభాత సమాచారం)**

వరంగల్ జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు బెల్లంపల్లిలోని శ్రీచైతన్య హైస్కూల్‌కు చెందిన విద్యార్థి ఉయ్యాల సాయి యశ్వంత్ ఎంపికయ్యారు. మంచిర్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణ లో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా అత్తుల టిక్స్ ఛాంపియన్షిప్ పోటీల్లో అండర్ 14 విభాగం లో వంద మీటర్ల పరుగు పందెం (రన్నింగ్), లాంగ్, హైజంప్ పోటీల్లో పాల్గొన్న యశ్వంత్ అత్యంత ప్రతిభ కనబరిచాడు. మూడు విభాగాల్లో ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్ సాధించి జిల్లా తరుపున రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు.

## ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు

**బోథ్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

బోథ్ నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరైనట్లు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు. మండలంలోని కౌట(బి)గ్రామంలో గలమల్లిఖార్జున స్వామి ఆలయ నిర్మాణానికి రూ. 20 లక్షలతో పాటు వివిధ ఆలయాలకు నిధులు మంజూరైనట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖకు ధన్యవాదాలు తెలిపారు.

# భూ కబ్జాలకు పాల్పడుతూ బెదిరింపులు

### 9 మందిపై కేసు..ఐదుగురి అరెస్ట్ - ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి



**ఆదిలాబాద్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణంలో భూకబ్జాలు చేస్తూ బెదిరింపులకు పాల్పడిన 9 మందిపై కేసు నమోదు చేసి, ఐదు గురిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. శనివారం మావల పోలీస్ స్టేషన్‌లో మీడియాతో మాట్లాడారు. ఖానాపూర్ ప్రాంతంలోని వివిధ భూముల పత్రాలను ఫోర్జరీ చేసి, ప్లాట్లను అక్రమంగా ఆక్రమించి,డబ్బు డిమాండ్ చేస్తూ నిజమై న ఆస్తి యజమానులతో బెదిరింపులకు పాల్పడినట్లు పేర్కొన్నారు. 2009లో జన కొండ పోసాని కొనుగోలు చేసిన ప్లాట్లను నిందితులు తప్పుడు పత్రాలతో ఆక్రమించి.. మున్సిపల్ అధికారులను మోసం చేసి ఇంటి నంబర్లను పొందారన్నారు.కాగా జూలై 17, 2023న ఫిర్యాది నుండి రూ.1 లక్ష వసూలు చేసి, తప్పుడు ప్రభుత్వ భూమి పత్రాలను అప్పగించారన్నారు. ఈ ముఠా ఖాళీ ప్లాట్లను గుర్తించి,న కిలీ పత్రాలు సృష్టించి సులభంగా డబ్బు సంపాదించడమే అలవాటు చేసుకున్నట్లు విచారణలో తేలిందన్నారు. ఈ మేరకు ఐదుగురు నిందితులు పైక్ రావు ఆనంద్, సద్దాం, షేక్ షాదుల్లా, బోడకుంట్ల రాజు,షేక్ అజీముద్దీన్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. మి గిలిన నలుగురు నిందితులు సంతోష్, మనోహర్,షాబానా బేగం, హీనా అంజుమ్ పరారీలో ఉండగా.. వారి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్లాట్ హౌస్ నెంబర్ కు సహకరించిన మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుదర్శన్, రెవెన్యూ ఆఫీసర్ జాదవ్ కృష్ణ లపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మావల ఎస్ హెచ్ ఓ సీఐ స్వామి,ఎస్సై ముజాహిద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాలేజీల అభివృద్ధికి నిధులు

**మరమ్మతులు, ఇతర సౌకర్యాల కల్పనకు చర్యలు - జిల్లాకు రూ.1.63 కోట్లు మంజూరు**

**ఆసిఫాబాద్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు జూన్ 1 నుంచి ప్రారంభమయ్యాయి. నిధులు లేక ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. భవనాల పైకప్పులు పెచ్చులూడుతున్నాయి. శుద్ధజలం, విద్యుత్తు సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ప్రిన్సిపాళ్లు సొంతంగా చేతినుంచి డబ్బులు ఖర్చు చేస్తున్నారు. గత పదేళ్ల నుంచి కళాశాలలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయని కారణంగా కళాశాలల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ఈక్రమంలో చాలా రోజుల తర్వాత జిల్లాలోని 11జూనియర్ కళాశాలలకు మౌలిక వసతుల కోసం నిధులు మంజూరయ్యాయి. గతంలో ఎన్ఆర్డీపీ ద్వారా ప్రతి ఏటా నిధులు వచ్చేవి. పదేళ్లుగా నిధులు రావడం నిలిచిపోయింది. మూ డు నెలల క్రితం జూనియర్ కళాశాలల పరిస్థితి, అవసరమైన పనులకు సంబంధించి ప్రతిపాధనలపై ప్రభుత్వం కోరింది. దాని ప్రకారం పంపిన ప్రతిపాదనలకు నిధులు మంజూరు కావడంపై హర్షం వ్యక్తమవుతోంది. ఎట్టకేలకు జూనియర్ కళాశాలల్లో వివిధ రకాల పనులు చేపట్టేందుకు రూ.1.63కోట్ల నిధులు మంజూరు చేసింది.

**కేటాయించిన నిధులు ఇలా..**

జిల్లాలోని 11ప్రభుత్వ కళాశాలల్లో మరమ్మత్తుల కోసం రూ.1.63కోట్లు నిధులు మంజూరు చేసింది. కళాశాలల వారీగా కాగజ్‌నగర్‌కు రూ.28.20లక్షలు, సిర్పూర్(టి)కి రూ.10.60, జైనూర్‌కు రూ.15.70, కౌటాలకు రూ.20.00, బెజ్జూరుకు రూ.12.60, తిర్యాణికి, 16.80, దహెగాంకు రూ.03.70, ఆసిఫాబాద్‌కు రూ.15.40, కెరమెరికి రూ. 25.50, వాంకిడికి రూ.03.70, రెబ్బెనకు రూ.11.60లక్షలు నిధులు మంజూరు అయ్యాయి.

## రైతులకు సరిపడా యూరియా అందజేయాలి

**వాంకిడి, జూలై 5 (ప్రభాత సమాచారం)**

రైతులకు ఇబ్బందులు కలగకుండా యూరియా సరిపడా అందజేయాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయాన్ని శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎరువుల పంపిణీ చేస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఎరువుల పంపిణీలో అధికారులు జాప్యం చేయకుండా సరిపడా ఎరువులు ఇచ్చే విధంగా చూడాలన్నారు. రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడకుండా రెండు కౌంటర్లు ఏర్పాటు చేయాలని కార్యదర్శి ఓమాజీని ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి పథకాలపై తహసీల్దార్ కవితను అడిగి తెలుసుకున్నారు. బిల్లులు అందించి ఇళ్ల నిర్మాణాలు సకాలంలో పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు. ఆయన వెంట ఏడీఏ మిలింథ్‌కుమార్ ఉన్నారు.



## అడవి పందుల దాడిలో రైతుకు తీవ్ర గాయాలు



**ఇచ్చోడ, జూలై 5 (ప్రభాత సమాచారం)**

ఇచ్చోడ మండలం దేవులనాయక్ తండాకు చెందిన రైతు రాథోడ్ గంభీర్ సింగ్ అడవి పందుల దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. సాయంత్రం పంట చేనులో పని చేస్తున్న గంభీర్ సింగ్‌పై అడవిలో నుండి వచ్చిన పందుల గుంపు ఒక్కసారిగా దాడి చేశాయి. దీంతో ఆయన వాటి నుంచి తప్పించుకునే పరుగెత్తగా కాలు జారి బండపై పడడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షలలో మెదలోని నరాలు దెబ్బతిన్నట్లు వైద్యులు తెలిపారు.

## కష్టపడి చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి

**హోంగార్డు కుమార్తెకు 20 వేల ఆర్థిక సహాయం**
**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



**ఆదిలాబాద్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించి జిల్లా మరియు తల్లిదండ్రుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఇటీవలే ఐఐటీ అడ్వాన్స్ నందు దేశంలోనే 1581 ర్యాంకును సాధించి ఐఐటి ముంబై నందు జియో ఫిజిక్స్ కోర్సులో సీటును సంపాదించిన ఆదిలాబాద్ జిల్లా హెూంగార్డు పునరామ్ కుమార్తె వైష్ణవిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అందులో భాగంగానే ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయానికి హెూంగార్డును వారి కుమార్తెను ప్రత్యేకంగా ఆహ్వానించి చదువు కు వెళ్తున్న సమయంలో 20,000 ఆర్థిక సహాయాన్ని ప్రత్యేకంగా ఖర్చుల నిమిత్తం అందజేయడం జరిగింది. ఐఐటీ నందు విద్యనభ్యసించి ఉత్తమ ప్రతిభ కనబరిచి దేశానికి జిల్లాకు గర్వకారణంగా ఎదగాలని సూచించారు. అందజేసిన ఆర్థిక సహాయాన్ని చదువు అభివృద్ధి చెందేలా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బి సూపరిండెంట్ సులోచన, సీసీ కొండరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంచల వెంకటేశ్వర్లు, వామన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజారోగ్యంపై చిత్తశుద్ధి లేదు

**మాజీ మంత్రి జోగు రామన్న**

**బేల ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన రామన్న**

**బేల, జూలై 5 (ప్రభాత సమాచారం)**

నిరుపేదలు వైద్యం కోసం పడుతున్న ఇబ్బందులను ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోయినా.. అధికార యంత్రాంగం చొరవ చూపి బేల పీహెచ్‌సీ భవనాన్ని ప్రారంభించడం అభినందనీయమని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. మండల కేంద్రంలో పీహెచ్‌సీ భవన నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నప్పటికీ.. ప్రారంభానికి నోచుకోకపోవడం విమర్శలకు తావిచ్చింది. ఈ విషయమై ఇటీవల బీఆర్ఎస్ నాయకులు వి లేకరుల సమావేశం నిర్వహించే వరకు మం త్రులు, ఎమ్మెల్యే, ఎంపీలకు చలనం లేదు. దీంతో స్పందించిన జిల్లా అధికారులు పీహెచ్‌సీ భవనాన్ని ఇటీవల ప్రారంభించడంతో బీఆర్ఎస్ నేతలతో కలిసి మాజీ మంత్రి జోగురామన్న శనివారం భవనాన్ని పరిశీలించారు. రోగులు, సిబ్బందితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రామన్న మా ట్లాడుతూ.. నూతన భవనంలో కొత్త పరికరాలు అందు బాటులోకి తీసుకురావాలని, అదనపు సిబ్బందిని కేటా యించాలని కోరారు. అదే విధంగా రోగులకు మెరుగైన వైద్య చికిత్సలు అందిచాలని ఆయన ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు. అలాగే యోగ నిర్పించడానికి సిబ్బంది ఉన్నా.. ఇక్కడ వసతులు లేక ఎవరికి నేర్పించలేక పోతున్నామని సిబ్బంది మాజీ మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. దీంతో త్వరలోనే జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి తమ సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రమోద్ రెడ్డి, నాయకులు సతీష్ పవర్, గంభీర్ ఠాక్రే, దేవన్న, మాస్ తేజీరావ్, సునీల్, దీపక్ గౌడ్, ఆకాశ్ ఉన్నారు.

## పోలీసు అధికారులు, సిబ్బంది క్రమశిక్షణ, సమయపాలన పాటించాలి

**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**





**ఆదిలాబాద్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రతిరోజు వ్యాయామం నిర్వహిస్తూ శారీరక దృఢత్వాన్ని కలిగి ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. శనివారం ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో నిర్వహించిన పరేడ్ నందు జిల్లా ఎస్పీ ఐపీఎస్ పాల్గొని సిబ్బంది సూచనలు చేశారు. ముఖ్యంగా సిబ్బంది ప్రతిరోజు వ్యాయామం చేయాలని ప్రతి వరం శనివారం నిర్వహించే పరేడ్ నందు పాల్గొని పోలీసు నిర్వహించే కవాతునందు పరిపూర్ణత చెందాలని సూచించారు. సిబ్బంది ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరిగా ఉండాలని విధుల నందు ఎలాంటి నిర్లక్ష్యాన్ని వహించవద్దని సూచించారు. ముఖ్యంగా సిబ్బంది ఇతరులకు షూరిటీ ఇచ్చే సమయంలో సరైన వారికి ఇవ్వాలని లేని పక్షంలో ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. చట్టం ప్రతి ఒక్కరికి సమానమని అందరికీ ఒకేలా వ్యవహరిస్తుందని, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు కానీ పాల్గొన్నట్లయితే వారికి మినహాయింపులు ఉండవని హెచ్చరించారు. విధులను నిర్వర్తిస్తున్న క్రమంలో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. శనివారం పరేడ్ నందు జిల్లాలోని అన్ని పోలీసు కార్యాలయాలలో మరియు ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ నందు పరేడ్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పరేడ్ నందు పోలీసులకు సంబంధించినటువంటి లాఠీ డ్రిల్, ఆమ్స్ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్ లాంటివి సిబ్బందికి శిక్షణను అందజేస్తారు. యోగ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు బి సునీల్ కుమార్, ప్రేమ్ కుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్, సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నిర్మూలనకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

## బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్

**కాసిపేట, జూలై 5 (ప్రభాత సమాచారం)**

కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మామిడిగూడెం గ్రామంలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పోలీసు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన పత్రాలు సరిగా లేని 25 బైక్ లను, 3 బైక్‌లను సిజ్ చేశారు. అదేవిధంగా ఒక వ్యక్తి వద్ద రెండున్నర లీటర్ల గుడుంబాను స్వాధీన చేసుకున్నారు. రెండు బెల్ట్ షాపులో లిక్కర్‌ను కూడా పట్టుకున్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపి రవికుమార్ మాట్లాడుతూ.. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యతని పేర్కొన్నారు. గ్రామలలో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఎవరైనా కొత్త వారు అద్దెకు వస్తే వారికి సంబందించిన పూర్తి సమాచారం తీసుకోవాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసెజ్ లకు, వాట్సాప్ కాల్స్ కు స్పందించవద్దని



వెల్లడించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. మత్తుపదార్థాలైన గంజాయి సేవించడం వల్ల యువత నిర్వీర్యం అవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరైన గుడుంబా తయారుచేసినా, అమ్మిన వాళ్లపైన కేసులు నమోదు చేస్తామన్నారు. మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, దేవపూర్ ఎస్సై, ఎస్సై, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఫోర్స్, మందమర్రి సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.



# వనం వీడి.. జనంలోకి రండి

## రాత్రికి రాత్రే ప్రత్యక్షమైన మావో వ్యతిరేక పోస్టర్

**ముథోల్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని భగత్ సింగ్ చౌక్‌లో మావోయిస్టు అగ్రనాయకులకు సందేశం ఇచ్చేలా మావోయిస్టు ఆత్మపరిరక్షణ ప్రజాఫ్రంట్ పేరిట పోస్టర్లు వెలిశాయి. అడవిని వీడి ప్రజల్లోకి రండి – ప్రజాస్వామ్య గొంతుక కండి, ఆయుధాలు మనకొద్దు–ప్రజామోద మార్గమే మనకు ముద్దు అంటూ ఈ పోస్టర్ లో విజ్ఞప్తి చేస్తూ ఉంది. భైంసాలో ఇలాంటి పోస్టర్ వెలువడడం ఇదే మొదటి సారి. కాగా ఈ పోస్టర్‌ను స్థానికులు ఆసక్తిగా చూస్తూ వెళ్తున్నారు. పోస్టర్ ఎవరు అతికించారనేది చర్చనీయాంశంగా మారింది.

## ఘనంగా సహకార సంఘం

# ఆవిర్భావ దినోత్సవం

**బెల్లంపల్లి, జూలై 5 (ప్రభాత సమాచారం)**

వ్యవసాయ సహకార సంఘాలు రైతుల అభివృద్ధికి ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయని చంద్రవెల్లి సహకార సంఘం చైర్మన్ చింతల స్వామి, వైస్ చైర్మన్ కంకటి శ్రీనివాస్ అన్నారు. శనివారం బెల్లంపల్లి పట్టణ సహకార సంఘం కార్యాలయం వద్ద సహకార సంఘం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండా ఆవిష్కరించారు. అనంతరం రైతులకు ఎరువులు, విత్తనాలు, మందులు అందజేశారు. కార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు.




# ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులకు సన్మానం



**ఖానాపూర్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

ట్రిపుల్ ఐటీ లో సీట్లు సాధించిన 9 మంది మస్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులను ఆ పాఠశాల ప్రధానోపాధ్యా యులు బోనగిరి నరేందర్ సన్మానించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని చదివితే సాధించలేనిది ఏమీ లేదు అన్నారు. ట్రిపుల్ ఐటీ కి నిర్మల్ జిల్లా నుండి 34 మంది ఎంపిక కాగా 9 మంది మస్కాపూర్ పాఠశాల విద్యార్థులే కావడం సంతోషదాయకమన్నారు. ట్రిపుల్ ఐటి సాధించిన శ్రీవల్లి, రాజు, స్నిగ్ధ, ఆదర్శిని, రోహిత్ రాజ్, హర్షిణి, హర్షవర్ధన్, రాహుల్, నందిని లను గ్రామస్తులు, ఉపాధ్యాయ బృందం అభినందించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొనికేని దయానంద్, గ్రామస్తులు అడ్వాల శంకర్, ఇనుముల స్వామి, రాచ లక్ష్మణ్, బొజ్జ వెంకటేష్, అడిదెల మహేందర్, అడిదెల మహిపాల్, బాశెట్టి శివకుమార్, ఉపాధ్యాయులు కుర్ర శేఖర్, వెన్నం అంజయ్య, జాడి శ్రీనివాస్, షేక్ ఇమ్రాన్, బాదోల్ల రవి, రాపర్తి కిషన్, సయ్యద్ ఫరాజ్ తదితరులు ఉన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యం.. వృద్ధుడు మృతి..!

**ఆదిలాబాద్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

రిమ్స్ జూనియర్ వైద్యుల నిర్లక్ష్యంతో ఓ వృద్ధుడు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆందోళన చేసిన ఘటన ఆదిలాబాద్ లో చోటుచేసుకుంది. ఆదిలాబాద్ పట్టణంలోని శంకర్ గుట్టకు చెందిన గాయక్వాడ్ లక్ష్మణ్ (60) అనే వృద్ధుడి కాలికి గాయం కావడంతో వాపు వచ్చింది. దీంతో కుటుంబీకులు శుక్రవారం రిమ్స్ ఆస్పత్రిలో అడ్మిట్ చేశారు. అయితే రిమ్స్ లోని జూనియర్ డాక్టర్లు ఎటువంటి వైద్య చికిత్సలు చేయకుండా ఫోన్లో సీనియర్ డాక్టర్ల సలహాలతో వారు చెప్పినట్లు నిర్లక్ష్యంగా వైద్యం చేయడంతోనే.. అధిక రక్తస్రావమై వృద్ధుడు మృతి చెందినట్లు కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. జూనియర్ వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే వృద్ధుడు మృతి చెందినట్లు కుటుంబీకులు ఆరోపిస్తూ వారి పై చర్యలు తీసుకోవాలని టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



చేయగా కేసు నమోదయింది. ఈ విషయమై రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌ను వివరణ కోరగా రిమ్స్ లో సీనియర్ వైద్యులు కూడా అందుబాటులో ఉన్నారని, ఈ ఘటన పై పూర్తి విచారణ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# స్వచ్ఛత-పచ్చదనంపై

## మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్

**నిర్మల్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల అదనపు కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో శానిటేషన్, మిషన్ భగీరథ, వనమహోత్సవం, సీజనల్ వ్యాధుల నివారణ వంటి కీలక అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి ఇంటికీ నాణ్యమైన తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథను మరింత సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఎక్కడైనా నీటి సరఫరాలో ఆటంకం ఉంటే వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రతి గ్రామంలో శుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తడి–పొడి చెత్త వేరు చేసి శాస్త్రీయంగా నిర్వహించాలన్నారు. వనమహోత్సవంను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలన్నారు. ఒక వ్యక్తి ఒక మొక్క అనే నినాదంతో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, జిల్లాలో నీటి సరఫరా, శానిటేషన్, మొక్కల నాటింపు కార్యక్రమాలు విజయవంతంగా సాగుతున్నాయని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి లక్ష్యాలు సాధిస్తామన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ, మిషన్ భగీరథ పనుల పురోగతిపై ప్రతివారం నివేదికలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో శానిటేషన్ మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలని, మొక్కల సంరక్షణకు గ్రామస్థాయిలో బాధ్యతలు అప్పగించాలన్నారు. పరిశుభ్రత, మంచి నీటి వినియోగం, పచ్చదనం పెంపుతో ప్రజలు ఆరోగ్యంగా ఉండగలరని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో గోవింద్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, డిఆర్డిఓ నాగవర్ధన్, అధికారులు పాల్గొన్నారు.




# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**సారంగాపూర్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

వనమహోత్సవాన్ని పురస్కరించుకుని సారంగాపూర్ మండలంలోని చించోలి గ్రామ పంచాయతీలో శనివారం సామూహికంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఇతర అధికా రులు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని, మొక్కలు నాటడమే కాక, వాటిని పరిరక్షించడంలోనూ ప్రతి ఒక్కరూ చొరవ చూపాలని పేర్కొన్నారు. మొక్కల సంరక్షణ కోసం ట్రీ గార్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, ఎంపీడీఓ లక్ష్మీకాంతం, ఇతర అధికారులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.





ప్రముఖ రాజకీయ నాయకుడు, వ్యాపార వేత్త గాలి జనార్దన్ రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి 'జూనియర్' అనే యూత్ ఫుల్ ఎంటర్ టైనర్ తో హీరోగా ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. టాలీవుడ్ యంగ్ బ్యూటీ శ్రీలీల ఈ సినిమాలో హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా జులై 18న థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మూవీ ప్రమోషన్స్ మొదలు పెట్టారు మేకర్స్. ఇందులో భాగంగా సినిమా నుంచి అదిరిపోయే మాస్ బీట్ రిలీజ్ చేశారు. 'వైరల్ వయ్యారి'..అంటూ సాగిన ఈ పాటలో శ్రీలీల డాన్స్ స్టెప్పులతో దుమ్మురేపింది. విడుదలైన గంటల్లోనే 1 మిలియన్ పైగా వ్యూస్ సొంతం చేసుకుంది. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ అందించిన ఎనర్జిటిక్ సంగీతం, క్యాచీ బీట్స్‌తో ఈ పాట చాలా బాగుంది. దేవిశ్రీ ఈ పాటకు సంగీతం అందించడంతో పాటు సింగర్ హరిప్రియతో కలిసి ఆలపించారు కూడా. లిరిక్ రైటర్ కళ్యాణ్ శంకర్ యువతకు సులభంగా కనెక్ట్ అయ్యే సోషల్ మీడియా పదబంధాలను ఉపయోగించి పాటను మరింత ఆకట్టుకునేలా చేశారు. కిరీటి రెడ్డి శ్రీలీల తమ స్టైలిష్ డ్యాన్స్ మూవ్స్ తో ఆకట్టుకున్నారు. శ్రీలీల తన గ్లామర్, హావభావాలతో మెరిసిపోయింది. ఆకట్టుకునే సంగీతం, కలర్ఫుల్ విజువల్స్ తో 'వైరల్ వయ్యారి' వైరల్ హిట్ అవుతోందని తెలుస్తోంది. రాధాకృష్ణ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో స్టార్ హీరోయిన్ జెనీలియా దేశ్‌ముఖ్ కూడా ఒక ముఖ్య పాత్రలో నటించింది. వారాహి చలన చిత్ర బ్యానర్‌పై రజని కొర్రపాటి ఈ చిత్రాన్ని నిర్మించారు. కేకే సెంథిల్ కుమార్ సినిమాటోగ్రాఫర్‌గా పని చేశారు.

## 'వైరల్ వయ్యారి'.. అంటూ అదరగొట్టిన శ్రీలీల



## దివాలా తీసిన రకుల్ భర్త..

టాలీవుడ్ నటి రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దివాలా తీశారని వస్తున్న వార్తలపై ఆయన ఎట్టకేలకు స్పందించారు. అయితేఇటీవలే జాకీ నిర్మించిన 'బడే మియా చోటే మియా' సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద ఆశించిన ఫలితం సాధించలేకపోయింది. ఫ్లాప్ గా నిలిచింది! దీంతో జాకీ అప్పుల్లో కూరుకుపోయారని, దివాలా తీశారని సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. దీనికోసం ఆయన తన జుహూ కార్యాలయాన్ని అమ్ముకున్నారని వార్తలు వచ్చాయి. తాజాగా జాకీ ఈ వార్తలపై స్పందించారు. సినిమా కోసం తాను తాకట్టు పెట్టిన జుహూ కార్యాలయాన్ని అమ్మలేదని, తిరిగి సొంతం చేసుకున్నానని స్పష్టం చేశారు. "నేను దివాలా తీయడం వల్ల ఆ కార్యాలయాన్ని అమ్ముకున్నానని, తినడానికి కూడా నాతో డబ్బులేదని వార్తలు వచ్చాయి. అంతేకాదు నేను పారిపోయానని కూడా ప్రచారం జరిగింది. అసలు ఈ రూమర్స్ ఎక్కడ మొదలయ్యాయో కూడా నాకు తెలియడం లేదు! కానీ ఈ విషయంలో నేను ఎవరినీ నిందించాలని అనుకోవడం లేదని" తెలిపారు. అలాగే తనకు వ్యతిరేకంగా వచ్చిన ఈ వార్తలు, తప్పుడు కథనాలు ఊహించినవేనని.. తాను వాటిని పట్టించుకోవడం లేదని క్లారిటీ ఇచ్చారు. అలీ అబ్బాస్ జాఫర్ వంటి దర్శకుడికి ఈ ప్రాజెక్ట్ అప్పగించడం కూడా సరిగ్గా వర్కౌట్ కాలేదన్నారు. ఏదేమైనా నష్టాన్ని అంగీకరించి, తన నిర్ణయాలకు బాధ్యత వహించి, ముందుకు వెళ్ళిపోతున్నానని అన్నారు. "బడే మియా చోటే మియా" సినిమా బడ్జెట్ దాదాపు ₹350 కోట్లు బడ్జెట్ తో నిర్మించగా.. రూ. 102 కోట్లు మాత్రమే వసూలు చేసింది.





## 'ఓ భామా అయ్యో రామా'.. స్టార్ డైరెక్టర్ల ఎంట్రీతో ట్రైలర్!

యంగ్ హీరో సుహాస్- మాళవిక మనోజ్ జంటగా నటించిన రొమాంటిక్ కామెడీ ఎంటర్ టైనర్ 'ఓ భామ అయ్యో రామా' జులై 11న థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా మూవీ ట్రైలర్ విడుదల చేశారు మేకర్స్. కామెడీ, ఎమోషన్ కలగలిపిన ఈ ట్రైలర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఇందులో సుహాస్ రామ్ పాత్రలో కనిపించగా.. మాళవిక సత్యభామ పాత్రలో కనిపించింది. సుహాస్ ఎప్పటిలాగే తనదైన శైలిలో ఎంతో ఎనర్జిటిక్‌గా కనిపించాడు. వీరిద్దరి మధ్య జరిగే కామెడీ సన్నివేశాలు నవ్వులు పూయించాయి. అలాగే ట్రైలర్ మధ్యలో హరీష్ శంకర్, మారుతి వంటి స్టార్ డైరెక్టర్ల అందరిలో ఆసక్తిని పెంచింది. ఇందులో సీనియర్ నటి అనిత హసానందని, అలీ, రవీందర్ విజయ్, బబ్లూ పృథ్వీరాజ్, ప్రభాస్ శ్రీను, రఘు కారుమంచి, మొయిన్, సాత్విక్ ఆనంద్, నాయని పావని, తదితరులు కీలక పాత్రలు పోషించారు సీనియర్ నటి అనిత చాలా కాలం గ్యాప్ తర్వాత ఈ సినిమాతో మళ్ళీ ఎంట్రీ ఇస్తోంది. అనిత ఉదయ్ కిరణ్ 'నువ్వు నేను' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది. రామ్ గోదాల దర్శకత్వం వహించిన ఈ సినిమాను వీ ఆర్ట్స్ బ్యానర్ పై హర్ష నల్ల నిర్మించారు.ఇదిలా ఉంటే ఈ ప్రాజెక్ట్ తో పాటు సుహాస్ మరో రెండు సినిమాలు చేస్తున్నాడు. కేబుల్ రెడ్డి, ఆనంద్ రావు అడ్వెంచర్స్, సినిమాలతో బిజీగా ఉన్నాడు. ప్రస్తుతం ఈ చిత్రాలు షూటింగ్ దశలో ఉన్నాయి. సినిమాలతో పాటు వెబ్ సిరీస్ లతోనూ అలరిస్తున్నారు సుహాస్. ఇటీవలే కీర్తిసురేష్- సుహాస్ ప్రధాన పాత్రలో నటించిన కామెడీ ఎంటర్ టైనర్ 'ఉప్పు కప్పురంబు' ఓటీటీలో విడుదలవగా.. మంచి రెస్పాన్స్ వస్తోంది. పల్లెటూరు నేపథ్యంలో సాగిన ఈ సిరీస్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ సిరీస్ అమెజాన్ ప్రైమ్ లో స్ట్రీమింగ్ అవుతోంది.

# వెంకీ సినిమాలో ఛాన్స్

ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం మూవీతో బ్లాక్ బస్టర్ ను అందుకున్న వెంకటేష్ తన తర్వాతి సినిమాల విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సంక్రాంతి వస్తున్నాం సినిమాతో వచ్చిన సక్సెస్ ను కాపాడుకోవాలని ఏ కథ పడితే అది కాకుండా మంచి స్క్రిప్ట్ తో సినిమా చేయాలని చూస్తున్నారు విక్టరీ వెంకటేష్. వెంకీ తన తర్వాతి సినిమాను ఎవరితో చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకీ ఓ సినిమాను చేయబోతున్నట్టు ఇప్పటికే వార్తలొస్తున్న సంగతి తెలిసిందే. వీరి కాంబినేషన్ లో రానున్న సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటనైతే రాలేదు కానీ ఆల్రెడీ ఈ సినిమాకు సంబంధించిన వర్క్స్ వేగంగా జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే త్రివిక్రమ్ సినిమాకు కథను లాక్ చేసి ప్రీ ప్రొడక్షన్ వర్క్ కూడా పూర్తి చేశారని అంటున్నారు. ఈ సినిమాకు వెంకట రమణ కేరాఫ్ ఆనంద నిలయం అనే టైటిల్ ను అనుకుంటున్నారని కూడా వార్తలు వినిపిస్తున్నాయి. గతంలో వెంకీ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలకు త్రివిక్రమ్ రైటర్ గా పని చేయగా ఆ రెండు సినిమాలూ మంచి హిట్లుగా నిలిచాయి. కానీ త్రివిక్రమ్ డైరెక్టర్ గా మారాక మాత్రం వీరిద్దరూ కలిసి పని చేసింది లేదు. ఇన్నేళ్లకు వీరిద్దరి కాంబోలో సినిమా రానుండటంతో ఈ కాంబినేషన్ పై అందరికీ భారీ అంచనాలున్నాయి. అయితే ఈ సినిమాకు సంబంధించి ఓ క్రేజీ న్యూస్ ఫిల్మ్ న్యూస్ సర్కిల్స్ లో వినిపిస్తోంది. వెంకీ- త్రివిక్రమ్ కాంబినేషన్ లో రానున్న సినిమాలో ఇద్దరు హీరోయిన్లు నటించనుండగా, అందులో ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ ఒక హీరోయిన్ గా ఫిక్స్ అయినట్టు సమాచారం. త్వరలో సినిమాను మొదలుపెట్టి 2026 సమ్మర్ కు రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. వెంకీ కెరీర్లో 77వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఎప్పుడొచ్చినా ఆడియన్స్ అంచనాలకు తగ్గట్టే ఉంటుందని భావిస్తున్నారు. కాగా నిధి అగర్వాల్ ప్రస్తుతం హరి హర వీరమల్లు, ది రాజా సాబ్ సినిమాల్లో నటిస్తున్న సంగతి తెలిసిందే.

# జీవో 49ని వెంటనే రద్దు చేయాలి

## రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆదివాసీ సంఘాల నాయకుల డిమాండ్

**ఆసిఫాబాద్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

జీవో 49ని వెంటనే రద్దు చేయాలని ఆదివాసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆదివాసీ భవనంలో శనివారం జీవో 49ని రద్దు చేయాలని ఏర్పాటు చేసిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆదివాసీ సంఘాల నాయకులు పాల్గొని ఉద్యమ కార్యాచరణను ప్రకటించారు. ఆదివారం నుంచి ఈ నెల 13 వరకు ఉమ్మడి జిల్లాలోని ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి అవగాహన కల్పించనున్నామని చెప్పారు. 14న ప్రతి మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎఫ్ఆర్వో కార్యాలయాల ఎదుట తీర్మాన ప్రతులు అందజేస్తామని తెలిపారు. 21న ఉమ్మడి జిల్లాలోని అన్ని మండలాల్లో, జిల్లా కేంద్రంలో సంపూర్ణ బంద్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. 28న ఆసిఫాబాద్ కలెక్టరేట్ వద్ద మహాధర్నా కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళికలను రూపొందించామని తెలిపారు. సమావేశంలో నాయకులు కోట్నాక విజయ్‌కుమార్, మడావి శ్రీనివాస్, కోవ విజయ్, సుధాకర్, ప్రభాకర్ పాల్గొన్నారు.



# 11న ఆదిలాబాద్‌లో మెగా జాబ్‌మేళా

**ఆదిలాబాద్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

ఇంటర్మీడియెట్ పూర్తి చేసుకున్న జిల్లా విద్యార్థుల ప్రయోజనార్థం ఈనెల 11న మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ రాజర్షిషా ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర జూనియర్ కళాశాల ఆవరణలో ఉదయం 9గంటలకుప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. హెచ్ సీఎల్ సంస్థ నిర్వహిస్తున్న టెక్ బీ కార్యక్రమంలో భాగంగా 2024-25లో ఎంపీసీ, ఎంఈసీ, సీఈసీ, బైపీసీ, వొకేషనల్ కంప్యూటర్ ఇం టర్మీడియెట్ పూర్తి చేసిన వారు అర్హులని పే ర్కొన్నారు. ఓవరాల్‌గా 75శాతం, మ్యాథమెటి క్స్లో 60శాతం మార్కులు పొందిన విద్యార్థులు సర్టిఫికెట్లతో సంబంధిత హాజరుకావాలని వివరాలకు హెచ్సీఎల్ సూచించారు. ప్రతినిధిని 8074065803, 7981834205 నం బర్లలో సంప్రదించాలన్నారు.

# నిర్మల్ జిల్లాకు ఐదు కొత్త పాఠశాలలు

**నిర్మల్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

ప్రజలకు విద్యను మరింత చేరువ చేసేదిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పట్టణాలు, గ్రామాల్లోని శివారు కాలనీలో 20 మంది విద్యార్థులు ఉంటే... అక్కడ పాఠశాల ప్రారంభించాలని నిర్ణయించింది. ఇటీవల హైదరాబాద్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థలో జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకోగా, తాజాగా పాఠశాల విద్యా డైరెక్టర్ కొత్త పాఠశాలల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలు లేని ఆవాసాలు, కనీసం 20 మంది విద్యా ర్థులు అంతకుమించి ఉన్నచోట బడులు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో జిల్లాలో కొత్తగా 5 పాఠశాలలు మంజూరయ్యాయి.

### కొత్త పాఠశాలల ఏర్పాటుకు ఆదేశాలు జారీ

జిల్లా కేంద్రంలో 3, ఖానాపూర్, భైంసా పట్టణాలకు ఒక్కో పాఠశాల చొప్పున ప్రభుత్వం మంజూరు చే సింది. జిల్లా కేంద్రంలోని మహాలక్ష్మి వాడ, ఎల్లపెల్లి డబుల్ బెడ్రూమ్ ఇళ్ల వద్ద, కుమురంభీం ఎక్స్ రోడ్ వద్ద గల డబుల్ బెడ్రూమ్ కాలనీలో కొత్త పాఠశాలలు ప్రారంభిస్తారు. భైంసాలోని బాబల్గాం, ఖానాపూర్‌లోని రంగాపేట్‌లోరూ ఈనూతన పాఠశాలలు ఏర్పాటు చేయనున్నారు. ఈ విద్యాసంవత్సర మే ప్రవేశాలు చేపట్టి విద్యాబోధన చేయనున్నారు. ఫర్నిచర్, విద్యా సామగ్రికి బడ్జెట్‌ను కలెక్టర్ ద్వారా సమకూర్చుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

# పెట్రేగిపోతున్న కలప స్మగ్లరులు






**ఇచ్చోడ, జూలై 5 (ప్రభాత సమాచారం)**

ఒకపక్క ప్రభుత్వాలు, పాలకులు,అధికారులు పర్యావరణాన్ని పరిరక్షించండి చెట్లను నాటండి అంటూ భావితరాలకు బంగారు భవిష్యత్తును ఇవ్వండి అంటూ అవగాహన కల్పిస్తూ ఉంటే మరో పక్క మాత్రం కలప స్మగ్లర్లు మాత్రం మాకు ఎవరు అడ్డు అంటూ పచ్చని చెట్లను నరికి వేస్తూ విచ్చలవిడిగా అక్రమ కలప రవాణాలను కొనసాగిస్తున్నారు. మండలంలోని గుండాల,కేశవపట్నం గ్రామాలకు చెందిన కొందరు కలప స్మగ్లర్లు పగలు రాత్రి అనే తేడా లేకుండా జోరుగా అక్రమ కలప రవాణా కొనసాగిస్తున్నారు. వీరి అక్రమ కలప రవాణాకు అడ్డు అదుపు అనేది లేకుండా పోయింది. చెట్లను నరికి వేస్తూ వాటిని సైజులు గా తయారుచేసి మోటార్ బైకుల పైన కలపను నూతన ఇంటి నిర్మాణాల కోసం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలకు కలప ను చేరవేస్తున్నట్లు సమాచారం. స్మగ్లర్లు ప్రతిరోజు కలప రవాణాను కొనసాగిస్తున్నారు. ఒకపక్క ప్రభుత్వాలు అధికారులు పర్యావరణాన్ని పరిరక్షించాలని చెబుతున్నప్పటికీ కలప స్మగ్లర్లు ఇవేవీ పట్టించుకోకుండా దశాబ్దాల కాలంనాటి టేకు చెట్లను నరికి వేస్తూ దర్జాగా కలప రవాణాలను కొనసాగిస్తున్నారు. రూపాయి పెట్టుబడి లేకుండా దశాబ్దా కాలం నాటి చెట్లను నరికి వేస్తూ వాటిని సైజులుగా తయారు చేస్తూ అక్రమంగా కల్పన రవాణా చేస్తూ లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారు.

వీరి అక్రమ కలప రవాణాను అడ్డుకునే అధికారుల పైన మరియు స్థానికుల పైన భౌతికంగా దాడులకు దిగుతూ భయభ్రాంతుల కు గురి చేస్తున్నారు. భావితరాలకు బంగారు భవిష్యత్తు తో పాటు పచ్చని చెట్లను అందించాలంటే ఉన్నత స్థాయి అధికా రులు కలప అక్రమంగా రవాణా చేసే స్మగ్లర్ల పైన ఉక్కు పాదం మోపి కలప అక్రమ రవాణాను అడ్డుకోవాలని పర్యావ రణాన్ని పరిరక్షించాలంటూ పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.



## మంత్రులను కలిసిన
# ఎమ్మెల్సీ దండే విఠల్

**కాగజ్‌నగర్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

సిర్పూర్ నియోజకవర్గంలోని పలు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీ దండె విఠల్ శనివారం హైదరాబాద్‌లో మంత్రులను కలిశారు. సిర్పూర్ (టి) మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రం అందజేశారు. నియోజకవర్గంలో నిరుద్యోగుల కోసం స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్కను కోరారు. వీటితోపాటు నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లగా వాటి పరిష్కారానికి స్పష్టమైన హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్సీ తెలిపారు.



# బ్యాంకు మేనేజర్‌కు సన్మానం

**జన్నారం, జూలై 5 (ప్రభాత సమాచారం)**

జన్నారంలోని ఎస్బిఐ బ్యాంకులో పనిచేస్తూ బదిలీపై వెళ్తున్న మేనేజర్ మహేష్ ప్రజలకు అందించిన సేవలు ప్రశంసనీయమని ఆ బ్యాంకు ఖాతాదారులు అన్నారు. జన్నారం ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ మహేష్ బెల్లంపల్లి శాఖకు బదిలీ అయ్యారు. దీంతో శనివారం బ్యాంకులో మేనేజర్‌ను ఖాతాదారులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మేనేజర్ మహేష్ గ్రామాలలో పర్యటించి ఆన్లైన్ మోసాలు, బ్యాంకు రుణాలు, డిజిటల్ పేమెంట్లపై ప్రజలకు అవగాహన కల్పించారన్నారు.



## సార్వత్రిక సమ్మె సన్నద్ధతకు
# ద్విచక్ర వాహన ర్యాలీ

**ఆదిలాబాద్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

ఈ నెల 9న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సన్నద్ధతలో భాగంగా వామపక్షాలు ప్రజాసంఘాల నాయకులు శనివారం పట్టణంలో ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రజా, కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు మానుకోవాలని రైతు సంఘం నాయకులు చిలుకా దేవిదాస్ డిమాండ్ చేశారు. ఈనెల 9న వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగిస్తూలేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.





## చోరీకి గురైన రైతు వేదిక సామగ్రి
### కార్యాలయం
# ముందు ప్రత్యక్షం

**బెల్లంపల్లి, జూలై 5 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మండలం గురుజాల రైతు వేదికలో జరిగిన చోరీ సామగ్రి అనూహ్యంగా తిరిగి చేరుకుంది. గురజాల రైతువేదిక కార్యాలయంలో ఈ నెల 4వ తేదీన రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరిచేసి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ను ఎత్తుకెళ్ళిన విషయం తెలిసిందే. చోరీకి గురైన సామాగ్రి అదే రోజు రాత్రి గురజాల రైతు వేదిక కార్యాలయం ముందు ప్రత్యక్షం కావడం చర్చనీయాంశంగా మారింది. దొంగతనం ఎవరు చేశారు. తిరిగి సామగ్రిని రైతువేదికకు ఎవరు చేర్చారు అనే దానిపై ఆసక్తికరమైన చర్చజరుగుతోంది. రైతు వేదికకు చేరిన సామాగ్రి సమాచారం తెలిసిన బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలుద్దీన్, గురజాల ఎస్సై రమేష్, బెల్లంపల్లి వ్యవసాయ అధికారులు గురజాల రైతువేదిక వద్దకు వెళ్లారు. బయట వదిలేసిన వీసీ యూనిట్ సామగ్రిని పరిశీలించారు. దొంగతనానికి గురైన వీసీ యూనిట్ సామగ్రి తిరిగి రావడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. దొంగతనం చేసిన నిందితులు భయపడే చోరీ వస్తువులను తిరిగి అప్పగించారని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు ఆరా తీస్తున్నారు. రైతువేదికలో జరిగిన దొంగతనం ఆపై చోరీ చేసిన వస్తువులు తిరిగి రావడం ఎవరి పని అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిజంగా దొంగలు అయితే వస్తువులను తిరిగి అప్పగించడం ఏంటనే ప్రశ్న వ్యక్తం అవుతున్నది. ఈ నేపథ్యంలో ఇది దొంగల పని కాదనేది అర్థమవుతుంది. అయితే ఈ పని ఎవరు చేశారనే దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. చోరీ అయిన సామాగ్రి తిరిగి అప్పగించడంతోటే సరిపోదని, నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

## రోగులకు మెరుగైన
# సేవలు అందించాలి

**ఇచ్చోడ, జూలై 5 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగులకు మెరు గైన సేవలు అందించాలని అడిషనల్ డీఎంహె చ్వో మనోహర్ అన్నారు. శనివారం ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రసుతం సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆరోగ్య కేంద్రాల్లో 24 గంటల పాటు సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి మధు రిమ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# పండుగలు షురూ

■ నేడు తొలి ఏకాదశి ■ మహావిష్ణువుకు ప్రీతికరమైన మాసం ■ వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు
■ చాతుర్మాస్య వ్రతాలు ప్రారంభం ■ భక్తులతో కిటకిటలాడనున్న ఆలయాలు ■ పిండివంటలకు ప్రాధాన్యం



**ముథోల్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

హిందువులు పవిత్రంగా భావించే తిథుల్లో ఏకాదశి ఒకటి. ఆషాఢమాసంలో వచ్చే తొలి ఏకాదశికి ప్రాధాన్యమిస్తారు. దీనితోనే పండుగలు ప్రారంభమవుతాయి. తొలిఏకాదశి సందర్భంగా నేడు వైష్ణవ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయనున్నారు. తెలుగు వారు పవిత్రంగా భావించే తిథుల్లో ఏకాదశి ఒకటి. ప్రతినెలలో రెండుసార్లు ఏకాదశి తిథులు ఉన్నప్పటికీ, ఆషాఢమాసంలో వచ్చే తొలి ఏకాదశికి ప్రాధాన్యత ఇస్తారు. లోక రక్షకుడైన శ్రీమహావిష్ణువు అనుగ్రహంతో అకాల మృత్యుహరణంతో పాటు మోక్షప్రాప్తి కోసం ఈ రోజున కఠిన నియమాలతో ఉపవాస వ్రతాలు ఆచరిస్తుంటారు. సంప్రదాయవాదులు అందరూ ఈ తిథితోనే పండుగల ప్రస్థానం మొదలవుతున్నట్లుగా భావిస్తారు. మోక్ష సాధనకు మనసును మహా విష్ణువుపైన లగ్నం చేసి ఆరాధించడమే ఏకాదశి పండుగ ప్రత్యేకం. ఏకాదశి రోజున ఉపవాస దీక్షలు ఆచరించి తెల్లవారాక అంటే ద్వాదశి రోజున ఎవరికైనా భోజనం పెట్టి ఉపవాస దీక్ష విరమిస్తే లక్ష్యం సిద్ధిస్తుందని నమ్ముతారు. లోకాలన్నింటినీ పరిపాలించే శ్రీమహావిష్ణువు జగద్రక్ష విధుల్లో అలసిపోయాక విశ్రాంతికోసం యోగానిద్రలోకి వెళ్లేరోజు తొలి ఏకాదశి. అందుకే దీనిని శయనైకాదశిగా వ్యవహరిస్తారు. తిరిగి నాలుగు నెలల తర్వాత కార్తీక మాసంలోని ఏకాదశి రోజున శ్రీమహావిష్ణువు మేల్కొంటాడు. దీన్ని ఉత్థాన ఏకాదశిగా, వైకుంఠ ఏకాదశిగా వ్యవహరిస్తారు. మహావిష్ణువు యోగానిద్రలో ఉన్నంత కాలం ఆయన ప్రసన్నత కోసం నాలుగు నెలల పాటు చాతుర్మాస వ్రతాలు పాటిస్తారు. ఈ కాలంలో వచ్చే వర్షాలతో క్రిమి కీటకాదులు సంచరిస్తాయి. కాబట్టి ఆశ్రమవాసులు అంతా బయటకు రాకుండా నాలుగు నెలల పాటు మహావిష్ణువు నామస్మరణలో గడుపుతూ ఆయనను నిత్యం స్మరిస్తుంటారు.

**పుణ్యప్రదం.. ఏకాదశి వ్రతం**

ఉత్తరాయణంలో కంటే దక్షిణాయనంలో పర్వదినాలు ఎక్కువగా వస్తాయి. వాతావరణంలో మార్పులు ఎక్కువగా సంభవిస్తుంటాయి. ఈ కాలంలో ఆరోగ్య పరిరక్షణ నియమాలు పాటించాలి. అందుకే పెద్దలు ఈ కాలంలో వ్రతాలు, పూజలు ఆచరించాలని నిర్దేశించారు. తొలి ఏకాదశి ఉపవాస దీక్ష ఆరోగ్యపరంగా మేలు చేస్తుందన్న మాట. చాతుర్మాస కాలంలో ఆహార నియమాలను పాటిస్తూ విష్ణు నామస్మరణలో కాలం గడిపితే పుణ్యప్రదమే కాకుండా ఆరోగ్య పరిరక్షణ జరుగుతుందని నమ్మి పూర్వీకులు ఈ నియమాన్ని విధించారు. ఏకాదశి రోజు ఉపవాస దీక్ష పాటిస్తే, అశ్వమేధయాగం నిర్వహించిన ఫలితం దక్కుతుందని విశ్వసిస్తారు. ఏకాదశి రోజున నియమ నిష్టలతో ఉపవాసం, రాత్రంతా జాగరణ చేసి స్వామిని సేవిస్తారు. మరుసటి రోజున ఉదయానే స్నానానంతరం శ్రీహరి పూజచేస్తారు పురోహితులు, పుణ్యమూర్తులను పిలిచి అన్నదానం చేసి తాము భుజించి దీక్ష విరమిస్తారు.

**పిండి వంటలకు ప్రాధాన్యం..**

తొలి ఏకాదశి పండుగను హిందువులు ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ రోజున పిండి వంటలు చేసుకుంటారు. సకినాలు, గారెలు, అరిశెలు, చెగోడీలు వంటి పిండి పదార్థాలు తయారు చేయడంలో మహిళలు తీరిక లేకుండా గడుపుతుంటారు. తొలి ఏకాదశి సందర్భంగా వైష్ణవ ఆలయాలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అందంగా ముస్తాబు చేశారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

**తొలి పండుగ ఏకాదశి...**

ఆషాఢమాసం శుక్లపక్ష ఏకాదశి నాడు విష్ణుమూర్తి పాలకడలిపై యోగానిద్రలోకి వెళ్లడాన్ని తొలి ఏకాదశిగా పరిగణిస్తారు. వానకాలంలో వచ్చే మొదటి ఏకాదశి కనుక దీనిని తొలి ఏకాదశి అంటారు. ఏకాదశి అంటే పదకొండు. ఐదు జ్ఞానేంద్రియాలు, ఐదు కర్మేంద్రియాలు, మనస్సు కలిపి మొత్తం పదకొండు, వీటిని మనిషి తన ఆధీనంలోకి తీసుకువచ్చి వాటిన్నింటినీ ఒకటిగా చేసి, అప్పుడు దేవుడికి నివేదన చేయాలి. దీనివలన మనిషికి సహజంగా అలవడే బద్ధకం దూరమవుతుందని, రోగాలు దరిచేరకుండా ఉంటాయని, ఇంద్రియ నిగ్రహం పెరుగుతుందని నమ్మకం.

**– పుణ్యవర్ధన్ శర్మ, పురోహితులు ఆదిలాబాద్**

# ఆదిలాబాద్‌లో పెచ్చరిల్లుతున్న

# ల్యాండ్ మాఫియా



■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

ఒక సర్వే నెంబరు చెప్పి, మరో సర్వే నెంబరులో ప్లాట్లు అమ్ముతూ అమాయకులకు అంటగడుతున్నారు. అక్రమార్కులపై పోలీసులు కొరడా ఝుళిపిస్తుండటంతో అక్రమార్కుల్లో వణుకుపుడుతోంది. వందల ఎకరాల్లో భూమి విస్తరించి ఉన్న ఆదిలాబాద్ అర్బన్ పరిధిలోకి వచ్చే ఖానాపూర్ శివారులోని సర్వే నెం. 68కు హద్దులు లేక అదే సర్వే నెంబరుతో చుట్టుపక్కల ప్రభుత్వ స్థలాల్లో ప్లాట్లు చేసి అమ్మడంతో తాజాగా అది వెలుగు చూస్తోంది. ఏకంగా ఇక్కడ సర్వే నెంబరులో భూమి పరిమాణాన్నే పెంచి అక్రమ పట్టాలు తయారు చేశారు. తాజాగా పోలీసుల ఆదేశంతో క్షేత్రస్థాయిలోనూ హద్దుల గుర్తింపునకు సర్వే ప్రారం భమైంది. జిల్లా కేంద్రానికి ఆనుకొని వందల ఎకరాలు ఉండటం, భూమికి హద్దులు లేకపోవడంతోనే అక్రమ దం దాకు తెరలేచింది. ఎవరి భూమి ఎంత ఉంది. ఏ సర్వే నెం బర్ ఎక్కడి వరకు అనే హద్దులను అధికారులు గుర్తించ లేదు. ఆ అవసరమే తమకు రాలేదని రెవెన్యూ అధికారులు చెబుతూ వస్తుండగా, వారి సహకారంతోనే ఈ అక్రమ దందాఏళ్లుగా సాఫీగా సాగుతూ వస్తోంది. అక్కడ ప్లాట్లు కొను గోలు చేసిన సామాన్యులకు తలనొప్పి వ్యవహారంగా మారింది.

**పట్టా పాస్‌బుక్‌లతో దర్జాగా ప్లాట్ల వ్యాపారం...**

సర్వే నెం. 68లో మొత్తం 535.19 ఎకరాల భూమి ఉండగా, పహాణీల రికార్డుల ప్రకారం 613 ఎకరాలు ఉన్నట్లు గతంలోనే రెవెన్యూ అధికారులు గుర్తించి అయోమయానికి గురయ్యారు. దాదాపు 77.21 ఎకరాలకు అక్రమ పట్టాలు



పుట్టుకొచ్చినట్లు తెలుస్తోంది. ఇది 2011-12 పహాణీల ప్రకారమే. ఆ తర్వాత కూడా పహాణీలో ఈ భూమి పెరుగుతూ వస్తోంది. ఉన్న భూమి కంటే దాదాపు 99 ఎకరాలు ఎక్కువగా పెరిగినట్లు అనధికారిక సమాచారం. 2005-06 నుంచి పహాణీల్లో ఈ భూమి పెరుగుతూ వస్తోంది. ఆ సమయం నుంచే ఆదిలాబాద్‌లో భూమి పెరగడంతో ఇక్కడ అమాంతంగా భూమి సైజునే పెంచేశారు. ఏటా భూముల వివరాలు పహాణీల్లో రాస్తుంటారు. అక్రమార్కులు రెవెన్యూ అధికారులతో కలిసి పహాణీల్లో తమ పేర్లు రాయించుకొని దొంగ పట్టా పాస్‌బుక్‌లతో దర్జాగా ప్లాట్ల వ్యాపారం కొనసాగించారు.

**అమాయకులకు అంటగడుతున్నారు...**

ఈ సర్వే నెంబరు పక్కనే ప్రభుత్వానికి చెందిన ఆదిలాబాద్ శివారు సర్వే నెం. 346, మావల మండలం దస్నాపూర్ 21

■ అక్కడ రోజురోజుకూ భూమి పెరుగుతోంది!
■ లెక్కలు తేల్చేందుకు రంగంలోకి అధికారులు
■ ప్రభుత్వ స్థలాల్లో ప్లాట్లు చేసి విక్రయాలు
■ ఖాళీ స్థలం కనిపిస్తే అంతే..
■ వివాదం లేకున్నా సృష్టించడమే..
■ అక్రమార్కులకు అధికార అండదండలు
■ లబోదిబోమంటున్న భూమి యజమానులు
■ కొరడా ఝుళిపిస్తున్న పోలీసులు

సర్వే నెంబర్లున్నాయి. దీనికితోడు అదే భూమికి అటవీ శాఖకు చెందిన సర్వే నెంబర్లు 135, 41 ఆనుకొని ఉన్నాయి. వందల ఎకరాల్లో ప్రభుత్వ భూమి ఉండటంతో సర్వే నెం. 68 పేరిట కాగితాలు చూపించి, ప్రభుత్వ స్థలాల్లో పాగావేసి అమాయకులకు అంటగట్టారు. కేసులు నమోదు కావడంతో పోలీసుల ఆదేశంతో రెవెన్యూ అధికారులు సర్వే మొదలెట్టారు. ప్రస్తుతం వివాదం నెలకొన్న సర్వే నెం. 68, సర్వే నెం. 346 మధ్య హద్దులు గుర్తించేందుకు అధికారులు దృష్టిసారించారు. మూడ్రోజులుగా డీజీపీఎస్(డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషియన్ సిస్టం)తో సర్వే కొనసాగుతోంది. రెండింటి మధ్య సర్వేయర్లు హద్దులు గుర్తిస్తున్నారని ఆదిలాబాద్ అర్బన్ తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు.



# కోనప్పకు కేటీఆర్ ఫోన్..?

■ ఆయన దారి గులాబీ వైపేనా..
■ కేసీఆర్ దేవుడు అంటూనే..
■ తన పార్టీ తెల్ల జెండా అని కోనప్ప వెల్లడి

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కోనేరు కోనప్పకు భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫోన్ చేసినట్లు విశ్వసనీ యంగా తెలిసింది. ఈ మేరకు ఆయనను టిఆర్ఎస్ లోకి ఆహ్వానించినట్లు తెలుస్తున్నది. తొలి నుంచి కాంగ్రెస్ నేత అయిన కోనప్ప మారిన రాజకీయాల నేపథ్యంలో బహుజన సమాజ్ పార్టీలో చేరి ఎమ్మెల్యేగా గెలుపొందారు ఆ తర్వాత బిఆర్ఎస్ లో చేరారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆయన ఆ పార్టీలో చేరినప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి సహా ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు తన నియోజకవర్గంలో ఎమ్మెల్సీ దండే విట్టల్ కు ప్రాధాన్యం ఇవ్వడాన్ని ఆయన జీర్ణించుకోలేదు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి స్వతంత్రంగా వ్యవహరిస్తున్నారు రాజీనాట్లు... త్వరలోనే వీరిద్దరి నడుమ భేటీ ఉంటుందని ఉమ్మడి మా సమయంలో గులాబీ పార్టీ అధినేత కేసిఆర్ ను దేవుడు అంటూ అభివర్ణించారు. అయితే తాను ప్రత్యక్ష రాజకీ యాల్లో చురుగ్గా ఉంటానని తెల్లజెండాతో జనంలోకి వెళ్తానంటూ స్వతంత్ర నేతగా తన అభిమతం వ్యక్తం చేశారు. అయితే తాజాగా కేటీఆర్ నుంచి ఆయనకు ఫోన్ వెళ్లిన జిల్లా రాజకీయాల్లో ప్రచారం మొదలైంది. ప్రస్తుత రాజ కీయ పరిణామాలను బట్టి ఆయన గులాబీ పార్టీ వైపే చూస్తున్నట్లు సమాచారం.

WORLD ZOONOSIS DAY



- ఆత్మీయ నేస్తమంటే శునకమే..
- దత్తతకూ ఓ కుక్క
- అసిస్టెన్స్ డాగ్స్ హవా..
- వరల్డ్ జునోసిస్ డే సందర్భంగా

ప్రభాత సమాచారం ప్రత్యేక కథనం..

# ఆత్మీయ నేస్తాలతో.. ఒత్తిళ్లు ఉఫ్!

**ఇంటికి కాపలా.. కాసేపు కాలక్షేపం.. వాకింగ్‌కు తోడు.. కుక్కలతో మనుషులకు ఉండే అవసరం ఇదేనా..? కాస్త శిక్షణ ఇవ్వాలేగానీ సెల్‌ఫోన్ తెచ్చివ్వడం, స్విచ్‌లను వేయడం దగ్గరనుంచీ అత్యవసర పరిస్థితుల్లో మరో వ్యక్తిని అప్రమత్తం చేసే వరకూ అవి చేసే పనులెన్నో.. 'అసిస్టెన్స్ డాగ్స్' వృద్ధులకు, వికలాంగులకు ఆత్మీయ నేస్తాలే మరి.. మనుషులు చేసే చాలా పనులను శునకాలూ చేస్తే.. ఆ ఆలోచనతోనే ఈ అసిస్టెన్స్ డాగ్స్ అందుబాటులోకి వచ్చాయి.. అందుకే మరీ ఇటీవల నిర్వహించిన కార్యక్రమంలో ఎంతో మంది కుక్కలను దత్తత తీసుకునేందుకు ముందుకు వస్తున్నారు..**

-ప్రభాత సమాచారం, వెబ్ డెస్క్

6వ తేదిన పశువులలో వచ్చే వ్యాధులను నిర్మూలించడం కోసం ప్రతి సంవత్సరం జూనోసిస్ డే నిర్వహిస్తారు. ప్రతి సంవత్సరం జూలై 6వ తేదిన జూనోసిస్ డేను జరుపుకుంటారు. దీనికోసం పలు చోట్ల ప్రత్యేక క్యాంపులను నిర్వహిస్తారు. జంతువుల ద్వారా మనుషులకు సక్రమించే వ్యాధుల గురించి పశు సంవర్ధక శాఖ నిపుణులు వివరిస్తారు.



శునకాలంటే కేవలం ఇంటి ముందు కాపలా కుక్కే కదా అనుకుంటే పప్పులో కాలేసినట్టే. ఆధునిక యుగంలో శునక రాజాలు మనుషులకు ఏ మాత్రం తీసిపోనట్టుగా వ్యవహరిస్తున్నాయంటే నమ్మ్మ. ఒకప్పుడు కేవలం ఇంటి కాపలాకే పరిమితమైన ఈ శునకాలు మనుషులకు ఆత్మీయ నేస్తాలుగా వర్ధిల్లుతున్నాయంటే అతిశయోక్తి కాదు. నిన్న మొన్నటి వరకు కుక్కల పట్ల చాలా తేలిక భావన. అలాంటి ఇప్పుడు వాటి పట్ల నగరవాసులకు ఎంతో శ్రద్ధ పెరిగింది. శునకాలకు ప్రత్యేకించి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, ఫుడ్ స్టోర్స్, ప్రత్యేకించి మ్యాగైజన్ ఇలా ఒకటేమిటి వాటి సంరక్షణకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు హైటెక్ హంగులతో అందుబాటులోకి వచ్చాయంటే నమ్ముతారా..!. వాటికి అప్పుడప్పుడు అందాల పోటీలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో శునక రాజాలకు కూడా ఫ్యాషన్ షోలు నిర్వహించడం నగరవాసులకు పరిపాటిగా మారింది. అంతే కాదు వాటి హక్కులకు ఎలాంటి భంగం కలుగుకుండా ఉండేందుకు బ్లూ క్రాస్ వంటి సంస్థలు రాజీలేని పోరాటాన్ని సాగిస్తున్నాయి కూడా. ఈ క్రమంలో కుక్కలను మచ్చిక చేసుకోవడం ఎలా అనే అంశంపైన నగరవాసుల్లో అవగాహన కలిగించేందుకు నడుంబిగించింది.

## కుక్కే కదా అనుకుంటే పొరపాటే!

కుక్కే కదా అనుకుంటే పొరపాటే మరి. సాధారణంగా చాలా మందికి కుక్కలంటే తెలిక భావన. కుక్కలేం పనిచేస్తాయిలే..అన్న సులకన. మహా అయితే ఎవరైనా వస్తే అరుస్తాయి అంతేగా.. అనుకుంటారు. కానీ మనమిచ్చే ఆదేశాల ఆధారంగా మనకు కావాల్సిన పనులను కూడా చేసి పెడుతున్నాయి ఆధునిక శునకాలు. కింద పడ్డ వస్తువులను తీయడం, దుప్పటి కప్పడం, స్విచ్‌లు వేయడం, వాషింగ్ మెషీన్‌లో బట్టలను వేసి తీయడం, తలుపులను తీయడం.. ఇలా యాభైకి పైగా పనులను ఆదేశమివ్వగానే అవి చకచకా వేసేస్తాయి. కాకపోతే దానికి కాస్త శిక్షణ కావాలి.



## మంచి నేస్తాలు..

ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు కాలం చెల్లిన భాగ్యనగరంలో ఒంటరిగా ఉంటున్న వృద్ధుల సంఖ్య పెరిగింది. ఐటీ రంగం విస్తరించిన తర్వాత తల్లిదండ్రులకు ఈ ఒంటరితనం మరింత అధికమైందనే చెప్పాలి. ఈ తరుణంలో వారికి అన్ని విధాలుగా కాలక్షేపం శునకాలే అవుతున్నాయి. రిటైర్డ్ పీపుల్స్‌కు పెంపుడు కుక్కలు మంచి నేస్తాలు మెలుగుతున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే దగ్గర పిల్లలు లేని కుటుంబాలల్లో ఈ శునకాలదే హవా. ఈ నేపథ్యంలో కొంత మంది వాటినే తమ పిల్లలుగా పెంచుకునే వాళ్లు లేకపోలేదు. సినీ రంగానికి చెందిన ఓ సీనియర్ సిటిజన్ కాలక్షేపం కోసం ఫిలంనగర్ క్లబ్‌కు వస్తాయి. అక్కడ కొద్ది సేపు స్నేహితులతో గడిపి ఇంటికి వెళ్లే సమయంలో అక్కడి రెస్టారెంట్‌లోని నాన్ వెజ్ ఐటమ్స్‌కు ప్యాక్ చేయించుకుని మరీ తీసుకువెళ్లతాడు. ఇది ఆయనకు దినచర్యగా మారింది. ఇలాంటి వాళ్లు నగరంలో చాలా మంది ఉన్నారు. ఇంట్లో చిన్న పిల్లలు ఉంటే చాక్లెటో, బిస్కెట్ ప్యాకెట్ తీసుకువెళ్లుతున్నట్టుగా పెంపుడు జంతువులకు కూడా వాటికి ఇష్టమైన ఆహారాన్ని తీసుకువెళ్లడం నగరవాసులకు పరిపాటిగా మారింది. మరి కొంత మంది మార్నింగ్ వాకింగ్ శునకాల తోడు లేకుండా చేయడం లేదంటే అతిశయోక్తి కాదు.











## కార్పొరేట్ సేవలు..

ఇప్పుడు శునకాలకు కూడా కార్పొరేట్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఎలాంటి శునకాలకైనా శిక్షణ ద్వారా ఆదేశాలను అర్ధం చేసుకునే నైపుణ్యాన్ని పెంపొందిస్తున్నారు. లాబ్రడార్, గోల్డెన్ రిట్రీవర్ జాతులు ఈ శిక్షణకు మరింత అనువుగా ఉంటాయి. దానికి కారణం వాటికున్న మృదుస్వభావమే. త్వరగా అవి మనుషులపైన కోపం పెంచుకోవంట.ఈ నేపథ్యంలో కార్పొరేట్ అండ్ కెనైన్స్ పేరుతో కార్పొరేట్ సంస్థల్లో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. పెంపుడు జంతువుల సహాయంతో ఒత్తిడినీ, అలసటనూ ఎలా దూరం చేడుసుకోవచ్చో తెలుపుతూ కార్పొరేట్ కార్యాలయాల్లో ఇస్తోన్న శిక్షణకూ డిమాండ్ పెరిగింది.

## దత్తతకు..

కుక్కలకు ఎక్కడ లేని ఆదరణ పెరింది. చిన్నారులు కుక్క పిల్లలతో సరదాగా ఆడుకోవడం, వాటిని బుజ్జగించడం ఆకట్టుకుంది. ఇటీవల బంజారాహిల్స్‌లోని కేబీఆర్ పార్క్ వద్ద కుక్కల దత్తత ప్రత్యేక కేంద్రాన్ని నిర్వహించారు.
ఈ దత్తత కేంద్రానికి నగరవాసుల నుంచి విశేష స్పందన లభించిందనే చెప్పాలి. కేంద్రంలోని కుక్కలను ఆసక్తిగల వాళ్లు దత్తత తీసుకుని తమ ఇళ్లకు తీసుకెళ్లారు. కుక్కల దత్తత కేంద్రం పలువురికి స్ఫూర్తినిచ్చింది.

# పెండింగ్ నిధులను త్వరగా విడుదల చేయండి

**రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ శరత్ కుమార్, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియను కలసి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే బొజ్జు**

**ఉట్నూర్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని పీవీటీజీలు కోలాం, తోటిలు, చెంచులు, కొండరెడ్లు ఐటీడీఏ సీసీడీపీ ద్వారా నిర్మించుకున్న ఇండ్ల నిర్మాణ పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు రూ. 16,43,87000 త్వరగా విడుదల చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లో రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ సెక్రటరీ శరత్ కుమార్, ఫైనాన్స్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియను కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పివిటీజీ లు అప్పులు చేసి ఇండ్లను నిర్మించారని, త్వరగా నిధులను విడుదల చేయాలని కోరారు. దీంతో నెల రోజుల్లోగా నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని వారు తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో జైనూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావు ఉన్నారు.





## నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడిని పరామర్శించిన ఖానాపూర్ ఎమ్మెల్యే

**ఖానాపూర్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

అనారోగ్యంతో హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావును శనివారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని ఆరోగ్యవంతుడిగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఆయన వెంట టిపిసిసి ప్రధాన కార్యదర్శి నిర్మల్ జిల్లా ఇన్చార్జి రామ్ భూపాల్ గౌడ్, జైనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుమేత విశ్వనాథ్ రావు తదితరులున్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మరిన్ని కొత్త బడులు

- 20 మంది విద్యార్థులుంటే చాలు..
- మంచిర్యాలలో 15, నిర్మల్ జిల్లాలో ఐదు పాఠశాలల ప్రారంభానికి సన్నాహాలు
- అద్దెభవనాల్లో ఏర్పాటుకు చర్యలు

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**

నిరుపేద విద్యార్థులకు సర్కారు విద్యను చేరువ చేసేందుకు ప్రభుత్వం దృష్టి సారిస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నిర్మల్, మంచిర్యాలలో కొత్తగా పాఠశాలలు ప్రారంభించేందుకు నిర్ణయించింది. 20 మంది, అంతకంటే ఎక్కువ పిల్లలున్న ప్రాంతాలను గుర్తించి పాఠశాలల ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. దీనిపై శుక్రవారం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇప్పటికే విద్యార్థులు లేరంటూ మూసేసిన పాఠశాలలు పునఃప్రారంభానికి విద్యాశాఖ శ్రీకారం చుట్టింది. ఈ ఏడాది ఇప్పటికే మంచి ర్యాల జిల్లాలో మూడు పాఠశాలలు పునఃప్రారం భించింది. హాజీపూర్ మండలం వెంపల్లి, లక్షెట్టిపేట మండలం కొత్త కొమ్ముగూడ, దండేపల్లి మండలం కొత్త మామిడిపల్లిలో పాఠశాలలు తెరుచుకున్నాయి. 'ప్రైవేట్'కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక (ప్రీప్రైమరీ) విద్యను సర్కారు అందుబాటులోకి తెచ్చింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 23 పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను అం దుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం విద్యార్థులుండి బడులు లేని చోట వెంటనే కొత్తగా ప్రైమరీ స్కూళ్లు ఏర్పాటే లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగా 20 మంది కంటే ఎక్కువ విద్యార్థులున్నా ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలలు అందుబాటులో లేని గ్రామీణ ఆవాసాలు, పట్టణ ప్రాంతాల్లో వార్డుల జాబితాను విద్యాశాఖ అధికారులు రూపొందించారు. ఇందులో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 20 చోట్ల పాఠశాలలు ఏర్పాటు కానున్నాయి. మంచిర్యాల జిల్లాలో 15 చోట్ల ప్రారంభించనున్నారు. ఇందులో బెల్లంపల్లి మండలం సోమగూడెం, క్యాతన్‌పల్లిలోని వార్డు నంబర్-17 ('బీ' జోన్ పార్ట్), శ్రీనివాస నగర్, శేషుపల్లి విలేజీ, నాగార్జున కాలనీ క్వార్టర్, కాకతీయ కాలనీ, నస్పూర్‌లోని సుభాషనగర్, నిర్మల్ జిల్లాలో 5, మంచిర్యాలలో 15 కొత్త బడులు త్వరగా ప్రారంభించాలని ప్రభుత్వం ఆయా జిల్లాల విద్యాధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఏర్పాట్లలో అధికారులు గ్రామీణ, పట్టణ ప్రాంతాలవారీగా కొత్త ప్రభుత్వ పాఠశాలల ఏర్పాటుపై విద్యాశాఖ అధికారులు తలమునకలయ్యారు. కిలోమీటరులోపు ప్రైమరీ, మూడు కిలోమీటర్లలోపు అప్పర్ ప్రైమరీ, ఐదు కిలోమీటర్ల లోపు హైస్కూల్ ఉండాలని విద్యాహక్కు చట్టం చెబుతోంది. ఆయా గ్రామాలు, పట్టణాల్లో ఎంత మంది పిల్లలున్నారు? పాఠశాల తెరిచే అవ కాశాలు ఎంత మేర ఉన్నాయి? అనే విషయాలపై, హౌసింగ్ బోర్డు కాలనీ, లక్సెట్టిపేట్లోని గో దావరి రోడ్ వీకర్ సెక్షన్, గొల్లగూడ మోదేల, మందమర్రి మండలంలోని బురదగూడెం, పాకిస్తాన్ క్యాంపు, మంచిర్యాలలోని హైటెక్ సిటీ కా లనీ, ఎసీ కాలనీ, గోసేవా మండల్లో 20 మంది కంటే ఎక్కువ విద్యార్థులున్నట్లు గుర్తించి పాఠశాలలు ఏర్పాటు చేసేందుకు సిద్ధమయ్యా రు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని బంగాల్పేట్ మహాలక్ష్మీవాడ-1, డబుల్ బెడ్రూం (ఎల్లపల్లి), ఖానాపూర్ డబుల్ బెడ్రూం కాలనీ (కుమురం భీం ఎక్స్), భైంసాలోని బాబ్లాగామ్, ఖానాపూర్ లోని రంగపేట్ గ్రామంలో అధికారులు కొత్త పాఠశాలలు ఏర్పాటు చేయనున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన చేసిన అధికారులు ఉన్నతాధి కారులకు నివేదించారు. ఇందులో భాగంగా కొత్తగా సర్కారు పాఠశాలలకు అవసరమైన వసతిగృహా లు, అద్దె భవనాలు ఎక్కడెక్కడా ఉన్నాయో.. ఆరా తీస్తున్నారు. ప్రభుత్వ భవనాలు ఏమైనా ఉన్నా యా.. అని పరిశీలిస్తున్నారు. ఫర్నిచర్ బోర్డులు, విద్యా సామగ్రి కోసం అవసరమైన బడ్జెట్ కలెక్టర్ ద్వారా సమకూర్చనున్నారు. కొత్త పాఠశాలలు గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా ప్రారంభం కానున్నాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారులు చర్యలు ప్రారంభించారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## ఆర్జీయూకేటీలో కౌన్సెలింగ్ ఏర్పాట్లపై సమీక్ష

**ముథోల్, జూలై 5 (ప్రభాత సమాచారం)**



ఆర్జీయూకేటీలో అడ్మిషన్ల కౌన్సెలింగ్ ఏర్పా ట్లపై అధికారులతో ఇన్చార్జి వీసీ గోవర్ధన్ శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాసర, మహబూబ్నగర్ కేంద్రాల్లో ఈనెల 7, 8, 9 తేదీల్లో అడ్మిషన్ల కౌన్సె లింగ్ ఉంటుందని పేర్కొన్నారు. ఇందుకు గాను అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీని ఏ ర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశంలో అడ్మిషన్ల కన్వీనర్ చంద్రశేఖర్, కోకన్వీనర్ దేవరాజు, బండి హరికృష్ణ, అడ్వైజరీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలేటికి సిట్ నోటీసులు
# విచారణకు రాలేనని బదులు



**నిర్మల్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

ఫోన్ ట్యాపింగ్ కేసులో సాక్షుల స్టేట్‌మెంట్లను సిట్ అధికారులు సమగ్రంగా సేకరిస్తున్నారు. ఇప్పటి వరకు లభ్యమైన సమాచారం మేరకు మొత్తం 618 మంది ఫోన్లు ట్యాపింగ్ అయినట్లుగా గుర్తించారు. అందులో ఇప్పటికే 236 మందికి నోటీసులు ఇచ్చి కేసులో వారి వాంగ్మూలం తీసుకున్నారు. మునుగోడు ఉప ఎన్నికతో పాటు 2023 ఎన్నికల సమయంలో బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఫోన్ ఫోన్ కూడా ట్యాప్ అయినట్లుగా విచారణలో వెల్లడైంది. ఈ నేపథ్యంలోనే సిట్ అధికారులు ఆయనకు శుక్రవారం రాత్రి నోటీసులు జారీ చేశారు. అందులో ఇవాళ విచారణకు హాజరు కావాలని పేర్కొ న్నారు. కానీ, అనూహ్యంగా మహేశ్వర్ రెడ్డి నేడు స్టేట్‌మెంట్ ఇచ్చేందుకు రాలేనని తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రాంచందర్ రావు పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఉన్న నేపథ్యంలో ఇవాళ వీలుపడదంటూ అధికారులకు కబురు పంపారు. దీంతో బుధవారం లేదా శుక్రవారం విచారణకు హాజరు కావాలని సిట్ అధికారులు మహేశ్వర్ రెడ్డికి తెలిపారు.

## కొత్త ప్లాంట్ నిర్మాణ పనులపై సమీక్ష

**జైపూర్, జూలై 5 (ప్రభాత సమాచారం)**

1200 మెగావాట్ల సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ విస్తరణలో భాగంగా నూతనంగా నిర్మించనున్న మూడో యూనిట్ (800మెగా వాట్ల) థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులపై సింగరేణి డైరెక్టర్ సత్యనారాయణరావు శనివారం అడ్మిన్ భవన కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. పనుల పురోగతిని అధికారులు వివరించారు.

నిర్దేశిత గడువులోపు పనులు పూర్తిచేసేందుకు ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం సింగరేణి ఉద్యోగి, ఉత్తమ జ్యోతిష్య, జాతీయ ప్రతిభ రత్న, బంగారు నంది అవార్డు గ్రహీత డాక్టర్ దూళిపాళ్ల మల్లికార్జున శర్మను అధికారులు ఘనంగా సన్మానించారు. అనం తరం వారు మాట్లాడుతూ.. జ్యోతిష్యంపై మక్కువతో మల్లికార్జున శర్మ బెనారస్ హిందూ యూనివర్సిటీ నుంచి జ్యోతిష్యశాస్త్రంలో గోల్డ్ మెడల్ సాధించారని తెలిపారు. సాయంత్రం 5గంటలకు సంస్థ సీఎండీ బలరాం థర్మల్ పవర్ ప్లాంట్, సోలార్ ప్లాంట్ల విద్యుత్ ఉత్పత్తి, ఉత్పాదకత మీద నిర్వహించిన వీడియోకాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. ఎస్టీపీపీ ఈడీ చిరంజీవి, జీఎంలు శ్రీనివాసులు, నరసిం హారావు, వో అండం చీఫ్ జెన్సింగ్, ఏఐటీ యూసీ సెక్రటరీ సత్యనారాయణ, సీఎంవో ఏఐ సెక్రటరీ సంతోష్ కుమార్, ఏజీఎంలు మురళీధర్, మదన్మోహన్, డీజీఎం కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.